
కిడ్నీ బాధితుడికి ఆర్థిక సహకారం



నవ తెలంగాణ-సిద్దిపేట: భూంపల్లి మండలం పోతరెడ్డిపేట గ్రామానికి చెందిన నిరుపేద కాశీనాథ్ రెండు కిడ్నీలు చెడిపోయి డయాలసిస్ చేస్తున్న చేసుకుంటున్నా డు. అనారోగ్యంతో ఏ పనిచేయ లేక మందులకు, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులకు సైతమ్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. అతనికి రూ.25 వే ల ఆర్థిక సహాయం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అందిం చినట్లు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్ తెలిపారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్, వ్యవస్థపక అధ్యక్షులు అయిత రత్నాకర్, ప్రధాన కార్యదర్శి తడక లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల పాండు, కార్యదర్శి గంగిషెట్టి శ్రీనివాస్, సిద్దిపేట అర్బన్ డివిజన్ చైర్మెన్ గంప కృష్ణమూర్తి, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పుల్లూరి శివకుమార్, సేవాదళ్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ మాంకాల నవీన్ కుమార్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మాడిషెట్టి హేమలత, కోశాధికారి మార్యాల వాణి, వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్ర ప్రసాద్, గ్రీటింగ్స్ చైర్మెన్ మార్యాల వీరేశం పాల్గొన్నారు.

నవతెలంగాణ 1



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం 14 మార్చి 2023

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు ఏప్రిల్ 11న దీక్ష



నవ తెలంగాణ - సిద్దిపేట

రూ.5 వేల కోట్లతో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో ఏప్రిల్ 11న 24 గంటల దీక్ష కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్‌లో జిల్లా రెడ్డి జేఏసీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీక్ష కార్యక్రమానికి జిల్లా నలుమూల నుంచి రెడ్డి కుటుంబాలు తరిలిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం రెడ్డిలకు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా రెడ్డి జేఏసీ గౌరవ అధ్యక్షులు మారెడ్డి రాంలింగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పన్యాల విష్ణు వర్ధన్ రెడ్డి, చెన్నాడి సుధాకర్ రెడ్డి, లక్ష్మరెడ్డి, గాడిపెళ్లి అరుణ రెడ్డి, సింగిరెడ్డి విజయ రెడ్డి, ఉమా రెడ్డి, పద్మ, విజయ, గూడ మహేందర్ రెడ్డి, రాంచేంద్ర రెడ్డి, ముక్కిస తిరుపతి రెడ్డి, భాస్కర్‌రెడ్డి, వేణు గోపాల్‌రెడ్డి, చెలుమిల రాజిరెడ్డి, సిద్ధరెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఈనెల 15నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సిద్దిపేట జిల్లాలోని 41 కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని సీపీ ఎన్.శ్వేత తెలిపారు. 15వ తేదీ నుండి ఏప్రిల్ 4వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల వరకు వున్న అన్ని జిరాక్స్ సెంటర్స్ ను మూసి వేయాలని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. పరీక్షలు రాసే స్టూడెంట్స్ పరీక్షా సమయానికి అరగంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆమె సూచించారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా.



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

మండల పరిధిలోని చిన్న గుండవెల్లి గ్రామంలో ఇటీవల మంద మల్లయ్య ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు. అతని కుటుంబాన్ని మంత్రి హరీశ్‌రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధైర్య పడొద్దు కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మంత్రి వెంట సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీహరి గౌడు, సర్పంచ్ రఘోంత్తం రెడ్డి, ఉప సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

కాటన్‌మిల్ తూకంలో మోసం



నవతెలంగాణ కొండపాక

మండల పరిధిలోని దుద్దెడ శివారులో గల మహదేవ్ కాటన్ ఇండస్ట్రీలో తూకంలో మోసం చేస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారు. సోమవారం రోజున రాజంపల్లి గ్రామానికి చెందిన రైతు వీరబోయిన రాజు తను పండించిన పత్తి పంటను కాటన్ మిల్లుకు తీసుకొని రాగా మిల్లులో తూకం వేశారు. అనుమానం వచ్చిన రైతు వెలుకట్ట శివారులోని మరో మిల్లుకు తీసుకువెళ్లి తూకం వేయించగా ఒక క్వింటాలకు 25 కిలోల చొప్పున తక్కువ బరువు వచ్చిందని నిర్ధారించుకున్నాడు. ఈ విషయం గ్రామంలోని తన తోటి రైతులకు తెలపగా రైతులందరూ మహదేవ్ కాటన్ మిల్లు వద్దకు వచ్చి ఆందోళన చేపట్టారు. రైతులను నిలువైన ముంచుతున్న కాటన్ మిల్లు యజమానిపై ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరారు.

అనర్హులను తొలగించేందుకు ఎందుకింత నిర్లక్ష్యం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణంలో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లలో అనర్హులను తొలగించడంలో అధికారులు ఎందుకింత నిర్లక్ష్యంగా వహిస్తున్నారని సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో కలెక్టర్ కు సీపీఐ నాయకులు ఫిర్యాదు చేశారు. అర్హులకు తీరని అన్యాయం చేసారని అనర్హులను జాబితా నుంచి తొలగించిన తర్వాతే రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటి ఆర్ ప్రారంభించేందుకు రావాలని కోరారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, బొయిని రమా, బొప్పనపల్లి మంజుల, గూడూరి రమాదేవి, ఇరుగు సంధ్య, కొంకట సుజాత, బొయిని రేణుక పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు
తిండైనా పెట్టండి.. వేతనాలైనా ఇవ్వండి



- కలెక్టర్ ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా
- జీతాలు ఇవ్వలేని ప్రభుత్వాలు ఎందుకు?
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు

నవతెలంగాణ-సంగారెడ్డి, మెదక్‌రూరల్

'గ్రామ పంచాయతీ కార్మికులకు తిండైనా పెట్టండి. వేతనాలైనా ఇవ్వండి' అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. కలెక్టర్ ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా చేశారు. ఖాళీ ప్లేట్లతో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు సోమవారం మెదక్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించారు. సంగారెడ్డిలో జి.సాయిలు మాట్లాడుతూ 'గ్రామ పంచాయతీ కార్మికులు రోజూ గ్రామాన్ని శుభ్రం చేస్తూ అనేక పనులు చేస్తున్నారు. నాలుగు నెలల వేతనాలు లేక అర్థాకలతో గడుపుతున్న పరిస్థితి ఉంది. అప్పులు చేసి కుటుంబాలను పోషిసునాన్న ప్రభుత్వానికి పట్టడం లేదు. సకాలంలో వేతనాలు ఇవ్వని ప్రభుత్వాలు ఉన్నా.. లేకున్నా ఒకటే' అని అన్నారు. సబ్బులు, నూనెలు, బెల్లం, దుస్తులు రెగ్యులర్గా ఇవ్వాలన్నారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్



చేశారు. 2021 జూన్ 27న రాష్ట్ర ముఖ్యమంత్రి పంచాయతీ కార్మికులకు పిఆర్సి తరహా నిర్ణయాత్మకమైన వేతన ఒప్పందం చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటికీ వేతనాలు పెంచడం లేదన్నారు. రూ.8,500లను అందరికీ సమానంగా ఇవ్వడం లేదన్నారు. మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం చెల్లిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. జీవో నెంబర్ 51ను సవరించాలన్నారు. కార్మికులు చనిపోతే వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదనం పనికి అదనం వేతనాలు చెల్లించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు అందరూ దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలన్నారు. ఇండ్ల స్థలం ఉన్నవారికి నిర్మాణానికి రూ.5.50 లక్షలు ఇవ్వాలన్నారు. బకాయి వేతనాలు చెల్లించకుంటే ఎంపిడిఓ ఆఫీసులను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు



సత్తయ్య నాయకులు వెంకటయ్య, శంకర్, అశోక్, కిష్టయ్య, తిరుపతి చారి, రాజు, లక్ష్మి, యాదమ్మ, సుజాత పాల్గొన్నారు.అనంతరం జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు.

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ - చేగుంట: గత మూడు నెలలుగా కార్మికులకు జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులు భరించలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని పంచాయతీ కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. చేగుంట గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో కామారెడ్డి జిల్లా బిబి పేట లో గ్రామపంచాయతీ కార్మికుడు మృతి చేసుకున్నా డని రెండు నిమిషాలు మౌనం పాటించారు. సందర్భంగా చేగుంట గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు తలారి లింగం, మాట్లాడుతూ గత మూడు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు రాక ఇబ్బందులు భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, సంబంధిత శాఖ మంత్రి, సంబంధిత జిల్లా అధికారులు పెండింగ్లో ఉన్న గ్రామపచాయతీ వేతనాలను వెంటనే చెల్లించాలని



ఆయన ప్రభుత్వాన్ని కోరారు 11వ రోజు కార్మికులు తమ విధులను నిర్వర్తించమని ప్రభుత్వానికి తెలియజేశారు, అనంతరం చేగుంట సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ , చేగుంట ఎంపీ ఓ సతీష్, కు కార్మికులు వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ వర్కర్స్ పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల బిక్షాటన

నవతెలంగాణ-మర్కుక్: తమకు గత నాలుగు నెలలుగా జీతాలు రాకపోవడంతో కుటుంబాలు నడపలేక దుర్భరమైన పరిస్థితులలో బతుకెళ్లదీస్తున్నామని వివిధ గ్రామాల సఫాయి కార్మికులు మండల కేంద్రమైన మర్కుక్‌లో సోమవారం ఇంటింటికి, దుకాణ సముదాయాల వద్ద భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ రెక్కాడితేనే డొక్కడని పరిస్థితి. ఈ పరిస్థితులలో గ్రామ పంచాయతీ కార్మికులగా చేరి గ్రామంలో ఉన్న చెత్త, చెదారం, మురికి కాలువలలో ఉన్న దుర్గదాన్ని తీసి మల్లెలుగా చేసిన తమకు నెల నెల జీతాలు చెల్లించకుంటే తాము బతికేదెట్లాలని అవేదన వ్యక్తం చేశారు.తమ పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం కోట్లు



రూపాయలు ఖర్చు చేసే ప్రభుత్వం తమ జీతాలను వేంటనే చెల్లించాలని కోరారు.లేని పక్షంలో విదులను బహిష్కరిస్తామని హెచ్చరించారు.

పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి.

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యం లో సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మూడు వేల మంది కార్మికులు గ్రామపంచాయతీలో పనిచేస్తున్నారని తెలిపారు. 30 సంవత్సరాలుగా పారిశుద్ధ్య పనులు చేస్తున్నప్పటికీ కార్మికులకు పనికి తగ్గట్టుగా గుర్తింపు పని భద్రత కనీస వేతనాలు ఈఎస్ఐ ప్రమాద బీమా లాంటి సౌకర్యాలు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నెలకు 3500 నుండి 4 వేల రూపాయలు వేతనం వస్తే పెరుగుతున్న చార్జీలలో కార్మికులు కాలం ఎట్లా వెళ్లదీస్తారని ప్రశ్నించారు. కార్మికుల పట్ల అధికారుల ప్రజాప్రతినిధుల వేధింపులు మానుకోవాలన్నారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారం రోజుల్లో నిరువధిక సమ్మెకు దిగుతామన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, సిఐటియు నాయకులు కనకచారి, ఆండాలు, ప్రభాకర్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ కృషితో దేవాలయాల అభివృద్ధి

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ -గజ్వేల్

సీఎం కేసీఆర్ కృషితో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గజ్వేల్ పట్టణంలో రాతి శిల్పాలతో ఏర్పాటు చేసిన ఉమామహేశ్వర రామాలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి సోమవారం మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణలోని అన్ని దేవాలయాలను దశలవారీగా అభివృద్ధి చేయడానికి సీఎం కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ లక్ష్మిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ముజామిల్ ఖాన్,గడా ముత్యంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, దేవాలయ నిర్మాణ సభ్యులు కాల్వ శ్రీధర్ రావు, శ్రీధర్, బాల్ కుమార్, పూజారులు రాజశేఖర్ దంపతులు, నందు పంతులు పాల్గొన్నారు. గజ్వేల్



పట్టణంలోని ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని మంత్రి పరిశీలించారు.

నిరుపేదలకు ఆపద్బంధుతో అండ

నవ తెలంగాణ-సిద్దిపేట : అత్యవసరమైతేనే.. ప్రయివేటు ఆసుపత్రికి పోవాలని, సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నీ రకాల వైద్యులు, సేవలు అందుబాటులో ఉన్నాయని, నిరుపేదలకు ఆపద్బాంధు సీఎం సహాయ నిధి అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. తన నివాసంలో సోమవారం సాయంత్రం నియోజకవర్గ పరిధిలోని పట్టణంలోని 40 మందికి, అర్బన్ మండలం- 12 మందికి, సిద్దిపేట రూరల్ మండలం-09 మందికి, నారాయణ రావుపేట మండలంలో 26 మందికి, నంగునూరు మండలంలో 15



మందికి, చిన్నకోడూర్ మండలంలో 24 మందితో కలుపుకుని నియోజకవర్గ పరిధిలోని మొత్తం 126 మందికి రూ.38 లక్షల 33 వేల 500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. చింతమడక గ్రామానికి చెందిన మహమ్మద్ రఫీక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతడి భార్య షబానా ఆజ్మీకి, అలాగే లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన మల్యాల చిన్న లక్ష్మయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతడి భార్య మల్యాల వెంకటవ్వకు రూ.2 లక్షల చొప్పున చెక్కులు పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సుల్తాన్పూర్ గ్రామస్తులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలి

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అమీన్పూర్ మండలం సుల్తాన్పూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 381లో పట్టాలు పొందిన పేదలకు ఇల్లు కట్టుకోవడానికి అనుమతించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున పేదలతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతమవుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు, పరిశ్రమ యజమానులకు ప్రభుత్వ భూములను ప్రజల నుండి లాక్కొని వారికి ఇస్తున్నారని, పేదలు ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు పట్టుకొని ఇల్లు నిర్మాణం చేస్తుంటే కూల్చివేయడం కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ప్రభుత్వమే పట్టాలు ఇచ్చి గతంలో పొజిషన్ చూయించి అందులో ప్రస్తుతం పట్టాదారులు నిర్మాణం చేసుకోవడంలో తప్పేముందన్నారు. అదే సర్వే నెంబర్లో పెద్ద ఎత్తున ఇతరులు కబ్జాలు పెట్టి ఆక్రమించుకొని అమ్ముకుంటుంటే పట్టించుకోని అధికారులు, పేదలు ఇల్లు కట్టుకుంటే మాత్రం వారి మీద తప్పుడు కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. సుల్తాన్పూర్ గ్రామంలో 1999లో అప్పటి ప్రభుత్వం 381



సర్వే నెంబర్లు అర్హులైన పేదలకు పట్టాలు ఇవ్వడం జరిగిందని, వారికి ఇల్లు కట్టుకునే అధికారం ఉన్న దన్నారు. ప్రభుత్వం



ఒకవైపు స్థలాలు ఉన్నవాళ్లు ఇల్లు కట్టుకుంటే మూడు లక్షలు ఇస్తామని చెబుతుంటే అధికారులు మాత్రం ఇల్లు కూడా కట్టుకోనివ్వకుండా నిరాకరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు సుల్తాన్పూర్ గ్రామంలోని పేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు వారి మీద పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహారెడ్డి పార్టీ నాయకులు యాదయ్య, నాగేశ్వరరావు, పేదలు యాదయ్య, అంజనేయులు, శామయ్య, అశోక్, రాజమణి ,అండమ్మ పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులను ఆదేశించిన మంత్రి సబితారెడ్డి

నవ తెలంగాణ-కొండపాక, మెదక్‌రూరల్

ఇంటర్మీడియట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ మిత్తల్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సిద్దిపేట కలెక్టరేట్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాస్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుండి ఏప్రిల్ 4 వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలను ముందస్తుగా తనిఖీ చేసి తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ చెక్ చేసుకోవాలన్నారు. పోలీస్ శాఖ వారు ప్రశ్న పత్రాలను పోలీస్ స్టేషన్లో స్టోర్ చేయడం, పరీక్ష కేంద్రాలకు



తరలించడం, జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్‌లకు తీసుకెళ్లడం, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం, పరీక్ష సమయాల్లో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించడం, ఫ్లయింగ్ స్క్వాడ్స్ పరీక్ష కేంద్రాలను సందర్శించడం, పోలీసులు బందోబస్తు నిర్వహించడం, ఆర్టీసీ బస్సులు నడపడం, తాగునీరు అందుబాటులో ఉంచడం, కోతలులేని విద్యుత్ సరఫరా చేయడం, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం తదితర అన్ని అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా అదనపు(రెవెన్యూ) కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 8030 మంది, ఒకేషనల్ విద్యార్థులు 3136 మంది, మొత్తం 11166 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం జనరల్ విద్యార్థులు 8316 మంది, ఒకేషనల్ విద్యార్థులు 3140 మంది మొత్తం 11456 మంది, ఇంటర్మీడి



యట్ మొదటి, రెండవ సంవత్సరం మొత్తం 22622 మంది విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 41 పరీక్ష కేంద్రాలలో పరీక్ష రాయనున్నారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సూర్య ప్రకాష్, డీఆర్వో లక్ష్మి కిరణ్, అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్, డిఎంహెచ్వో డాక్టర్ కాశీనాథ్ పాల్గొన్నారు. మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను సక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. జిల్లాలో 13,616 మంది ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాసేందుకు 31 కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని కేంద్రాలలో సీసీ కెమెరాలతో నిఘా చేయనున్నామన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ, ఆర్.డి.ఓ. సాయి రామ్, జిల్లా సైన్స్ అధికారి రాజి రెడ్డి, డాక్టర్ కిరణ్, తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆర్మీ జవాన్‌కు నివాళి

నవతెలంగాణ దుబ్బాక రూరల్

దేశ రక్షణలో ఆర్మీ జవాన్ల పాత్ర కీలకమని, దేశం కోసం బొంగురం మహేందర్ రెడ్డి చేసిన త్యాగం మరువలేని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావ్, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక ప్రజా ప్రతినిధులు అన్నారు. మండల పరిధిలోని పెద్ద చికోడ్ గ్రామంలో ఆర్మీ జవాన్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మహేందర్‌రెడ్డిని కడసారి చూసేందుకు బంధువులు, గ్రామస్తులు దుబ్బాక ప్రజా ప్రతినిధులు వచ్చిన కుటుంబ సభ్యులను పరామర్శించారు. మహేందర్ రెడ్డి అంత్యక్రియల్లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాక ప్రజా ప్రతినిధులు పాల్గొని జవాన్ మృతి



పై సంతాపం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ దేశ రక్షణలో భాగంగా ఆయన చేసిన సేవలు, దేశ రక్షణ కోసం వేసిన అడుగులు చిరస్మరణీయమని ఈ ప్రాంత ప్రజలు గర్వించదగ్గ విషయమని తెలిపారు. జవాన్ అంత్యక్రియల్లో భాగంగా బీఎస్ఎఫ్ ఆర్మీ ఇన్స్పెక్టర్ సిబ్బంది గ్రామ సర్పంచ్ తో కలిసి మహేందర్ భౌతిక దేహానికి త్రివర్ణ పతాకాన్ని కప్పి ,పూలమాల వేసి బీఎస్ఎఫ్ ఆర్మీ ఇన్స్పెక్టర్ సిబ్బందితో కలిసిదుబ్బాక సీఐ,ఎస్ఐలు నివాళ్ళు అర్పించగా జాతీయజెండాను, మహేందర్,వస్తువులను తండ్రి శ్రీనివాస కి అప్పగించారు.తదనంతరం జవాన్ మహేందర్ రెడ్డి కుటుంబానికి లక్ష ఎనమిదివేలు నగదు అందించిన బీఎస్ఎఫ్ ఆర్మీ ఇన్స్పెక్టర్ అందించారు. జవాన్ మృతితో గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.

మానవతా వాది నీలం మధు

- యువతే బలం...బలగం
- సామాజిక సేవా కార్యక్రమాలు
- వార్డు నుంచి రాష్ట్ర స్థాయికి ఎదిగిన వైనం
- బీసీలకు రాజ్యాధికారమే ఆకాంక్ష
- చిట్కుల్ ఏకగ్రీవ సర్పంచ్‌గా ప్రజా సేవ
- ముదిరాజ్ సామాజికవర్గానికి సేవలు
- నేడు నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు
- నియోజకవర్గంలో కార్యక్రమాలు

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలు చేసుకోవాలని ఆలోచనతో నిరంతరం అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారు టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మానవతా వాది నీలం మధు ముదిరాజ్. నిరుపేదలు, కార్మికులు, మహిళలు, యువకులు, వృద్ధులకు ప్రత్యేకంగా ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బందులతో ఉన్నవారికి, ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని ఆదుకుంటున్నారు. యువతకు అండగా ఉంటూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి, వినాయక ఉత్సవాలు, ముస్లిం, క్రిస్టియన్ల పండుగలకు తోడ్పడుతున్నారు.

నీలం మధు జీవిత విశేషాలు

నీలం మధు కడు పేదరికంలో పుట్టారు. హైస్కూల్ చదువులకే పరిమితమయ్యారు. యువతే ఆయనకు బలం... బలగంగా ముందుకు సాగుతున్నారు. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంతో పాటు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు ఆపద్బాంధవుడిగా చిన్న తనంలో తానెదుర్కొన్న పేదరిక సమస్య బాధేంటో తెలిసిన వ్యక్తిగా.. అందరి నోటిలో నాలుక మాదిరి సహాయ సహకారాలందిస్తున్నారు.

వార్డు మెంబర్ నుంచి రాష్ట్ర స్థాయికి

నీలం మధు 2006లో చిట్కుల్ వార్డు మెంబర్‌గా గెలుపొందారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడంతో మరోసారి గెలిచారు. వార్డు సభ్యుల మద్దతుతో ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. కొద్ది నెలలకే ఎంపీటీసీ ఎన్నికలు రావడంతో వార్డు సభ్యురాలుగా తల్లి చేత రాజీనామా చేయించి 2014లో ఎంపీటీసీగా గెలిపించుకున్నారు. ఊరంతా మెచ్చిన నాయకుడిగా పేరు పొందిన మధు ముదిరాజ్ గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీయే లేకుండా చిట్కుల్ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. గ్రామంలో వైకుంఠదామం, డంపింగ్ యార్డు, సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనం ఇలా కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. అన్ని రకాల పథకాలు అర్హులకు అందేలా చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో ముదిరాజ్ రాష్ట్ర నాయకుడిగా ఎదిగారు.

ఆదుకోవడమే పరమావధిగా ముందుకు..

ఆపద ఏదైనా ఆదుకోవడమే ఆయన నైజం. ప్రజల కోసం అనునిత్యం సేవలు చేయడమే ఆయన అలవాటు.. పేదోడికి కష్టం వచ్చిందంటే చాలు.. నీ, నా అనే బేధం లేకుండా ఆదుకోవడమే ఆయన గుణం. ఆయనే టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మానవతా వాది నీలం మధు ముదిరాజ్. సామాజిక సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు బీసీలకు రాజ్యాధికారం దక్కాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. చిట్కుల్‌లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీర వనిత చిట్యాల ఐలమ్మ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు భారీ బహిరంగ నిర్వహించారు. మంగళవారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా నవతెలంగాణకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.



సేవా కార్యక్రమాలు

చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ పేరు సామాజిక కార్యక్రమాలకు బ్రాండ్‌గా మారింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలే కాదు ఓసీల్లోను పేదలకు మధు ఓ బంధువులా కనిపిస్తారు. అందర్నీ వరసులు పెట్టి పిలుస్తూ కలిసిమెలిసి ఉంటున్నారు. ఎవరు చనిపోయినా రూ.5 వేల సాయం చేస్తారు.

బీసీలకు రాజ్యాధికారం దక్కాలనే లక్ష్యం

జనాభాలో 58 శాతం ఉన్న బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ముదిరాజ్‌లతో పాటు సబ్బండ కులాలను ఐక్యం చేసేందుకు కృషి చేస్తున్నారు. చిట్యాల ఐలమ్మ 12 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారు.

నీలం మధుముదిరాజ్ జన్మదిన వేడుకలు సందర్భంగా ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు సంగారెడ్డి జిల్లా కేంద్రం మామిడిపల్లి చౌరస్తాలో ఉదయం 6 గంటలకు దర్గాలో ప్రార్థనలు చేస్తారు.

:- మండలం రుద్రారం గణేష్‌గడ్డ దేవాలయంలో 7 గంటలకు ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు.

:- ఉదయం 8.30 గంటలకు శ్రీశైలం, తిరుపతి నుంచి వచ్చిన వేదపండితులచే బీఆర్ఎస్ నాయకులు నీలం మధు ముదిరాజ్‌కు ఆశీర్వాదం అందిస్తారు.

:- పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామ పరిధిలో మల్లికార్జున దేవాలయం మైదానం వద్ద ఉదయం 10 గంటలకు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, అభిమానులు నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని నీలం మధు ప్రారంభిస్తారు.

:- సోమవారం రాత్రి 12 గంటల నుంచి మంగళవారం రాత్రి 12 గంటల వరకూ పటాన్‌చెరు నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వాసుపత్రుల్లో పుట్టిన ఆడపిల్లలు ఒక్కొక్కరికీ రూ.5 వేల చొప్పున ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు అందిస్తారు.

:- పటాన్‌చెరు, రామచంద్రాపురం ప్రభుత్వాసుపత్రులకు వచ్చే పెషెంట్ , అంటెడర్లకు మంగళవారం మధ్యాహ్నం ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ఆహారం పంపిణీ చేస్తారు.

:- పటాన్‌చెరు నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పండ్లు పంపిణీ చేయనున్నారు.

:- పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో మల్లికార్జున దేవాలయ మైదానంలో ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, అభిమానుల మధ్య కేకు కటింగ్ జన్మదిన సంబురాలను ఘనంగా నిర్వహించనున్నారు.







పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే




నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణ కేంద్రంలో గల మాస్టర్ మైండ్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను విద్యాసంస్థల చైర్మెన్ సంఘాని రాజు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తక్కువ ఫీజులతో పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యనందిస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులందరూ ప్రత్యేక శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మెన్ తోపాజి అనంత కిషన్, కౌన్సిలర్ నవత్ నాగరాజు, సర్పంచ్ ప్రవీణ్, జడ్పిటిసి రాజు రాథోడ్, చిన్నసాయి శ్రీరామ్, స్కూల్ డైరెక్టర్లు హసన్, రఘు, వెంకటేష్, ప్రిన్సిపాల్ నవనీత, అధ్యాపక బృందం, విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

2

నవతెలంగాణ



సంగారెడ్డి

మంగళవారం 14 మార్చి 2023

మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికేట్‌లు అందజేత



నవతెలంగాణ-నారాయణఖేడ్

తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మిక సంక్షేమ మండలి, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారి సహకారంతో 90 రోజుల పాటు కుట్టు మిషన్ శిక్షణా తరగతుల్లో శిక్షణ తీసుకున్న వారికి సోమవారం కుట్టు మిషన్‌లు, సర్టిఫికేట్‌లను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్ర మం లో మున్సిపల్ ఛైర్మెన్ రుబీనా నజీబ్, వైస్ చైర్మన్ ఆహీర్ పరశురాం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ విజయ్ బుజ్జి, ప్రాజెక్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ రాము, ఇన్స్ట్రక్టర్ నవీన్ కుమా ర్, ఇంఛార్జి నాగయ్య, టీచర్ శిల్ప తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంగ్టి

తడ్కల్ గ్రామానికి చందిన విఠల్‌చారి కుమారుడి వివాహ వేడుకలో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం జరిగిన విందులో పాల్గొన్నారు. తదనంతరం స్థానిక నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆఎస్ మండలాధ్యక్షులు గంగారం, నాయ కులు వెంకటరెడ్డి, సర్పంచ్ మనోహర్‌రావు,ఎంపీటీసి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో దొంగల బీభత్సం

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని నందికంది ఉన్నత పాఠశాలలో ఆదివారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. బీరువా తాళం పగులగొట్టడానికి ప్రయత్నించగా.. డోర్ ఓపెన్ కాకపోవడంతో వెనుదిరిగారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి డి.అంజయ్య మాట్లాడుతూ.. ఆదివారం రాత్రి నందికంది ఉన్నత పాఠశాలలో దొంగలు రెండు సీసీ కెమెరాలు ధ్వంసం చేసి.. ఆటగది రూమ్ తాళం పగలగొట్టారు. ఆ గదిలోని బీరువాను పగలగొట్టడానికి ప్రయత్నం చేశారు. కానీ బీరువా డోర్ రాకపోవడంతో అక్కడినుంచి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని ముందుగా విద్యార్థులు చూసి ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ మేరకు సదాశివపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు ఎంఈఓ తెలిపారు.



ఘనంగా సీతారామాంజనేయ జాతర

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని మనసంపల్లిలో సీతారామాంజనేయ స్వామి జాతర ఘనంగా సాగుతున్నది. ఈ సందర్భంగా సోమవారం జరిగిన ఆంజనేయస్వామి, శివలింగ నందీశ్వర గణపతి నవగ్రహ సికార ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో టీఎస్‌హెచ్‌డిసి చైర్మెన్ చింత ప్రభాకర్ తనయుడు సాయికుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విట్టల్ పాల్గొన్నారు. వారితోపాటు గొల్లపల్లి సొసైటీ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సర్పంచ్ అనిత నర్సింలు, గ్రామ నాయకులు నరసింహారెడ్డి, విట్టల్ రెడ్డి,బందయ్య తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపక్క వేసిన చెత్త డంపింగ్ యార్డ్‌కు తరలింపు

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పెద్దచెల్మడ గ్రామంలో రోడ్డుపై వేసిన చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించారు. ఆదివారం నవతెలంగాణ దినపత్రిలో 'నిరుపయోగంగా డంపింగ్ యార్డ్' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి సునీత బాయి చర్యలు చేపట్టారు. సోమవారం రోడ్డున పక్కన గల చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించారు.



క్రీడా సామగ్రి కోసం ఆర్థిక సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని వీరన్నగూడెం గ్రామ వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా సామగ్రి కోసం రూ.15 వేల ఆర్థిక సాయాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు మండల యువసేన సభ్యుల చేతుల మీదుగా సోమవారం అందజేయించారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గ్యారల మల్లేష్, తుజాల్ పూర్ వీరేశ్, అశోక్, దేవుని చెరువు నర్సింలు, శ్రీశైలం, మధు, భాస్కర్, నాగరాజు, విన్ను, మల్లికార్జున్, నరేశ్, సోను, వీరేశ్, సిద్ధు, వినయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నాగులపల్లి అసంపూర్తి రోడ్డు పనుల ప్రారంభం

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని నాగులపల్లి శివారులో గల అసంపూర్తి రోడ్డు పనులు ఎట్టకేలకు నేడు ప్రారంభం కానున్నాయి. 8 ఏండ్లుగా రోడ్డు పనులు నిలిచిపోవడంతో వట్‌పల్లి నుంచి జోగిపేట వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనాల రాకపోకలతో దుమ్ము ధూళి కండ్లలో చేరి అనారోగ్యానికి సైతం గురయ్యారు. మరి కొందరు కంకర పైన వెళ్తున్నప్పుడు జారిపడి గాయాలైన ఘటనలూ కోకొల్లలు ఉన్నాయి. కంకర వేసి బీటీ వేయకపోవడంతో స్థానికులు నానా అవస్థలు పడ్డారు. కాగా ఈ రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. కంకర మాయమైన రోడ్డు బీటీ రోడ్డుగా మారనుండడంతో తమ అవస్థలు తొలగిపోనున్నాయని వాహనాదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన ఈ నాగులపల్లి రోడ్డు పనులను రెండు రోజులలో పూర్తి చేస్తామని సంబంధిత అధికారులు తెలిపారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్
- ఒత్తిడిని జయించేందుకు టెలీమానస్ టోల్ ఫ్రీ నెంబర్ (14416) ద్వారా ఉచిత కౌన్సిలింగ్
- ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో గల పరీక్షా కేంద్రంలో ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో రేపటి(బుధవారం) జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు పరీక్షా సమయానికి గంట ముందుగా చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, ఇతర ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరని స్పష్టం చేశారు. హాల్ టికెట్లను కళాశాలల ద్వారా డౌన్లోడ్ చేసుకొని తీసుకోవచ్చని, అలాగే ఆన్‌లైన్‌లో http://tsbie.cgg.in వెబ్‌సైట్ ద్వారా నేరుగా విద్యార్థులే డౌన్లోడ్ చేసుకోవ చ్చన్నారు. హాల్ టికెట్ డౌన్లోడ్‌లో ఏదైనా సమస్య ఉంటే జిల్లా కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08455-272266 కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థుల సందేహాల నివృత్తి కోసం రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం 040-24601010, 040- 24655027 హెల్ప్ లైన్ నంబర్లను ఏర్పాటు చేసిందన్నారు. వీటిని విద్యార్థులు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఇంటర్ పరీక్షల నేపథ్యంలో ఒత్తిడికి గురై, మానసికంగా బాధపడుతూ.. పరీక్షలంటే భయాందోళనలు ఉన్న విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా టెలి మానస్ ఏర్పాటు చేసిందని, 14416 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే మానసిక నిపుణులు విద్యార్థులకు ఒత్తిడిని జయించే విధంగా ఉచితంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తారన్నారు. అవసరమైన విద్యార్థులు ఈ సేవలను తప్పనిసరిగా వినియోగించుకొని ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని సూచించారు.

పరీక్షా కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు..

ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో గల మౌలిక వసతులను, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, సీసీ కెమెరాలు తదితరాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో కావల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఉండడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ రామ్, తదితరులున్నారు.

ప్రభుత్వ భూములు పట్టా భూములుగా మార్పు



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాలిటీలో తప్పుడు సర్వేలతో ప్రభుత్వ భూములను పట్టా భూములుగా మార్చి నిర్మాణాలు చేపడుతున్నారని సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నరసింహారెడ్డి ఆరోపించారు. ఈ విషయంపై సోమవారం పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజుతో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పట్టణంలోని 968, 969 ,971 సర్వే నెంబర్లలో ప్రయివేటు వ్యక్తులు పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతున్నా. రెవెన్యూ అధికారులు గానీ, మున్సిపల్ అధికారులు గానీ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే అనేక తప్పుడు సర్వేలతో ప్రభుత్వ భూమిని పట్టా భూములుగా చిత్రీకరించి పెద్దపెద్ద నిర్మాణాలు చేశారని, ప్రస్తుతం ఉన్న భూములను కూడా కాజేసే విధంగా అసలు ప్రభుత్వ భూమి లేదనేటట్లుగా అధికారులు ప్రజాప్రతినిధులు కుమ్మక్కై రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారన్నారు. చెరువులు, కుంటలు, కాలువలు ఏవి కూడా కాదు కబ్జాకు అనర్హం ఉన్నట్టుగా అమీన్‌పూర్‌లో కబ్జాదారులు వ్యవరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూముల్లో దేవాలయాలు, మసీదులు ,చర్చిల పేరుతో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు తమ సొంత ఆస్తుల లాగా దానధర్మాలు చేస్తున్నారని విమర్శించారు. పెద్ద ఎత్తున అనుమతులకు విరుద్ధంగా ఐదంతస్తులు, ఆరంతస్తులు నిర్మాణాలు జరుగుతున్నాయని మునిసిపల్ అధికారులు డబ్బులకు కక్కుర్తి పడి చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఇప్పటికే ఉన్నత అధికారులకు విన్నవించామని, ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. లేని యెడల న్యాయపరమైన చరర్యలు కూడా పార్టీ ఆధ్వర్యంలో చేపడు తామని, పట్టించుకోని సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టే విధంగా పై అధికారులకు పూర్తి వివరాలతో అంది స్తామ న్నారు. పార్టీ నాయకులు నాగేశ్వరరావు, యాదయ్య పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రాంతంలో క్రీడా పోటీలు అభినందనీయం

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమల్లో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికుల కోసం క్రీడా పోటీలు ఏర్పాటు చేయ డం అభినందనీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో నిర్వహిస్తున్న ఇండస్ట్రియల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం విజేతగా నిలిచిన ఎంఆర్ఎఫ్, రన్నరప్‌గా నిలిచిన ఓడిఎఫ్ జట్లకు ట్రోఫీలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మైత్రి మైదానం క్రీడలకు కేంద్రంగా నిలవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఎండిఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ పృథ్విరాజ్ పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితపుట్టినరోజు వేడుకలను తెలంగాణ జాగృతి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అనుషమ్మ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా అనుషమ్మ మాట్లాడుతూ.. తెలంగాణ ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటిన ఘనత ఎమ్మెల్సీ కవితక్కకే దక్కుతుం దన్నారు. కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మెంబర్ బంటు రామకృష్ణ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహివుద్దిన్, ఎంపీటీసీ రజిని ప్రియ పాటిల్, పట్టణ మహిళ అధ్యక్షురాలు మంజుల వెంకట్, మాజీ జెడ్పీటీసీ మనేమ్మా, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు రవి కిరణ్, మాజీ కౌన్సిలర్ బండి మోహన్, నాయకులు ఇజ్రాయేల్ బాబీ, ముర్తుజా, శివప్ప, టేకుమట్ల గణేష్, డేవిడ్, రాకేష్, ఉపేందర్, రాజు, సురేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు సోమవారం జోగిపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.మార్కెట్ మాజీ చైర్మెన్ నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, మాజీ సర్పంచ్ శంకర్, వడ్ల శ్రీనివాస్, బీ,శంకర్, పట్నం యాదగిరి, శివ కుమార్, నారాయణ, నర్సింలు, అల్లే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం యోగ క్షేమాలు కోరుతూ మృత్యుంజయ హోమం



నవతెలంగాణ - ఝరాసంగం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబ సభ్యుల యోగక్షేమాలను కోరుతూ.. ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు సందర్భంగా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ శ్రీదత్త క్షేత్రంలోని శ్రీ రేణుక మాత ఆలయంలో సీఎం కుటుంబ సభ్యుల గోత్రనా మాలతో సామాజిక వేత్త, రైతు నాయకులు ఢిల్లీ వసంత్ ఆధ్వర్యంలో రుద్ర సహిత మృత్యుంజయ హోమం నిర్వహించారు. సీఎం కేసీఆర్ వారి కుటుంబ సభ్యులు క్షేమం కోరుతూ మృత్యుంజయ యాగాన్ని వైదిక క్రతువుల, వేదమంత్రాల మధ్య హోమం నిర్వహించారు. అంతకు ముందు ఢిల్లీ వసంత బృందం జ్యోతిర్లింగాల వద్ద రుద్రాభి షేకం నిర్వహించారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామని అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వర ఆనంద్ గిరి మహారాజ్ వారితో కలిసి ఢిల్లీ వసంత్ బృందం రుత్విక్ వరణం, మంటపారాధన, అఖండ దీపారా ధన అనంతరం యాగశాల ప్రవేశం అత్యంత భక్తిశ్రద్దలతో వేద మంత్రోచ్చారణల మధ్య హోమం హవనాదులు,మధ్య రుద్ర సహిత మృత్యుంజయ హోమం, పూర్ణాహుతి మహా మంగళహారతి నిర్వహించారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. మండలంలోని బర్దిపూర్ గ్రామం దత్తగిరి క్షేత్రంలో దాదాపు 12 సంవత్సరాలు తపస్సు చేసి గిరి మహారాజ్ జీవ సమాధి కావడం ఎంతో గొప్ప విషయమన్నారు. సోమవారం ఈ క్షేత్రంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, సీఎం చంద్రశేఖర రావు దంపతులు ఆయురారోగ్యాలు క్షేమంగా ఉండి సుపరిపాలన సాగించాలని రుద్ర సహిత మృత్యుంజయ హోమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 108 శ్రీ అవధుతగిరి మహారాజ్, ఆశ్రమ పీఠాధిపతి సిద్దేశ్వర స్వామి, వైదిక పాఠశాల ప్రధానాచార్యులు శివశంకర స్వామి, ఢిల్లీ వసంత బృందం సభ్యులు భూమన్ స్టీవెన్సన్, శ్రీనివాస్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ -సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ శరత్ సోమవారవం ఆకస్మికంగా సందర్శించారు. శిబి రం మొత్తం కలియ తిరిగి చూసారు. కంటి వెలుగు శిబిరానికి వచ్చిన ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. అక్కడే కంటి పరీక్ష చేసుకుంటున్న మహిళలతో ముచ్చటించారు. కంటి శిబిరంలో ఎలా చూస్తున్నారని, కంటి సమస్య ఏంటని అడిగి తెల్సుకు న్నారు. ఇంతకుముందు ఎక్కడైనా చూయించు కున్నారా? ఇక్కడ చూపించుకోవాలని ఎవరు చెప్పా రంటూ వివరాలు ఆరా తీసారు. ఇంతకు ముందు ప్రైవేటు దవాఖానలో చూపించున్నాం.. గవర్నమెం ట్‌లో అందరికీ కండ్ల పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని, కళ్లకు అద్దాలు, అవసరమైతే కండ్లలో వేసుకునే చుక్కల ం కూడా ఫ్రీ గా ఇస్తున్నారని తెలిసి ఇక్కడ చూపిం చుకోవడానికి వచ్చినట్టు సదరు మహిళా కలెక్టర్‌కు తెలియపరిచింది. ప్రతిరోజు టార్గెట్ మేరకు కంటి పరీక్షలు నిర్వహించాలని, ఆయా వార్డులలో 18 ఏండ్లు పైబడిన వారందరినీ చైతన్యపరిచి కంటి పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహించాలని అక్కడి సిబ్బందికి కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శశాంక్ ఉన్నారు.

ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి..



ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా అధికారులు తమ శాఖకు వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని సూచించారు. అర్జీ దారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, తమ పరిధిలో పరిష్కరించగలిగినవి పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 32 దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖకు సంబంధించి 15, ఇతర శాఖలకు చెందినవి 17 దరఖాస్తులు వచ్చాయన్నారు. భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్లు, తదితర సమస్యలపై ఆర్జీలు అందాయి. రెవిన్యూ డివిజనల్ అధికారులు రమేష్ బాబు, అంబదాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దులో నేరాల అదుపునకు పరస్పర సహకారం



నవతెలంగాణ-జహీరాబాద్

సరిహద్దు ప్రాంతాల్లో జరుగుతున్న నేరాలను అదుపు చేసేందుకు కర్ణాటక, తెలంగాణ పోలీసులు కలసి కార్యచరణ రూపొందించినట్టు జహీరాబాద్ డిఎస్పి వీ.రఘు తెలిపారు. కర్ణాటక జిల్లా కేంద్రమైన బీదర్ ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన ఇరు రాష్ట్రాల సరిహద్దు పోలీసుల సమావేశంలో బీదర్ ఎస్పీ చిన్న బసప్ప, అడిషనల్ ఎస్పీ మహేష్‌లతోపాటు సరిహద్దు ప్రాంతంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ పోలీసుల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రధానంగా గుర్తుతెలియని మృతదేహాలు గుర్తించేందుకు, సరిహద్దు ప్రాంతంలో ఉన్న దొంగతనాల నివారణ, హత్యలు, అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను పట్టుకునేందుకు పరస్పర అంగీకారం కుదిరిందన్నారు. దీంతో పాటు త్వరలోనే కర్ణాటక రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తెలంగాణ, కర్ణాటక సరిహద్దుల్లో ప్రత్యేక పోస్టులను ఏర్పాటు చేసేందుకు ఇరు ప్రాంతాల పోలీసులు కూడా సహకరించాలని నిర్ణయించినట్టు తెలిపారు. చాలా మంది గొలుసు దొంగలు తెలంగాణలో దొంగ తనం చేసి కర్ణాటకలో ఆశ్రమం పొందడం.. కర్ణాటకలో దొంగతనం చేసి తెలంగాణ రాష్ట్రంలోకి తలదాచుకుంటున్న వారిని పట్టుకునేందుకు ఇరు రాష్ట్రాల పోలీసులు సహకరించేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటేశ్వర రెడ్డి, జహీరాబాద్ సిఐ తోట భూపతి,హద్నూర్ ఎస్సై వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి





నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని గరిడేగావ్ గ్రామానికి చెందిన కొండా తుకారాం కుమారుడి వివాహం సోమవారం వారి స్వగ్రామంలో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల కేంద్రమైన సిర్గాపూర్ గ్రామానికి చెందిన బండ్గర్ మశప్ప కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ మాధవరావు పాటిల్, కడ్పల్ సర్పంచ్ సంజీవ్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సంజీవ్‌రావు పాటిల్, నాయకులు మారుతి గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవ రావు, ఉప సర్పంచ్ రాజు, నాయకులు బాబు, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్ సుదర్శన్‌కు పరామర్శ..

నిజాంపేట్ మండలంలోని నాగాధార్ గ్రామానికి చెందిన రిపోర్టర్ సుదర్శన్ మాతృమూర్తి సోమవారం మృతి చెందింది. ఈ విషయాన్ని తెలు సుకున్న ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి.. సుదర్శన్‌ను పరామర్శించి.. ఆయన తల్లి పార్థివ దేహానికి నివాళ్లర్పించారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ ఆత్మ కమిటీ ఛైర్మెన్ రామావత్ రాంసింగ్, ఎంపీటీసీ గోపి, సర్పంచ్ రవిలా మధుకర్, ఉపసర్పంచ్ అడివప్ప, నాయకులు గోవిందు, పల్లె అంజయ్య ఉన్నారు.

ఎర్ధనుర్ గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎర్దనుర్ గ్రామంలో పేదలకు ఇండ్ల స్థలాలివ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం అర్హుల జాబితాతో కూడిన వినతి పత్రాన్ని జెసికి అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి.జయరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నర్సిములు మాట్లాడుతూ.. 2006లో ప్రభుత్వం 189 మంది పేదలను గుర్తించి 328 సర్వే నెంబర్వలో 5.16 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. అయితే నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వాలు మారినా పేదలకు ఇంటి స్థలం రాలేదన్నారు. వెంటనే పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయని, స్థలాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారందరినీ గుర్తించి స్థలాలివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు శేఖర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీరప్ప కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న పులిమామిడి రాజు

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని ఏటిగడ్డసంగేమ్ గ్రామంలో జరుగుతున్న బీరప్ప కామరాతి అమ్మవార్ల కల్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పులిమామిడి రాజు హాజరయ్యారు. ఆయనకు సర్పంచ్, గ్రామ ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో డోలు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొల్ల కురుమ సోదరులు ప్రాచీన కాలం నాటి ఆచార సంప్రదాయాలు ఇప్పటికీ పాటించడం గొప్ప విషయమన్నారు. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామస్తులందరూ కుల, మత వర్గ విభేదాలు లేకుండా సంతోషంగా పండుగా జరుపుకోవాలన్నారు. అనంతరం గ్రామ గొల్ల కురుమ సంగం కమిటీ సభ్యులు రాజును ఘనంగా సన్మానించారు. కంది మండల కన్వీనర్ జంగన్న, పీఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.




వెల్టూరులో కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ- సదాశివపేట

మండలంలోని వెల్టూరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈనెల 27 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. సర్పంచ్ లక్ష్మారెడ్డి, ఉపసర్పంచ్ భాగ్యమ్మ, కారోబార్ మన్నే ఈశ్వర్, కోపరేటివ్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, డాక్టర్ మానస, పి.శారద,ప్రమోద్ కుమార్, వరలక్ష్మి, వెంకటమ్మ, సునీత, జ్యోతి, లావణ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
మెదక్
మంగళవారం 14 మార్చి 2023



పేదలకు సీఎంఆర్ఎఫ్ వరంలాంటిది

జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మెరుగైన వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బదులు పడే ప్రతి ఒక్కరికి సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్బంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా తయారు చేసి మంచి వైద్య సేవలను అందజేస్తున్నట్టు తెలిపారు. వైద్యం కోసం కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్న ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ భిక్షపతి, సుధాకర్, మహెందర్‌గౌడ్, పాండులతో పాటు నాయకులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బెల్టులు అందజేత

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని చిట్కుల్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా, చిలిపిచేడ్ ఫైజాబాద్ ఉన్నత పాఠశాలల్లో పలువురు బాలికలకు వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం బెల్టులను అందజేశారు. అకాడమీ వ్యవస్థాపకులు కిక్ బాక్సింగ్ ఇంటర్నేషనల్ కోచ్ పోచయ్య అసిస్టెంట్ ఎగ్జామినర్ తారా యాదవ్, జూనియర్ ఇన్‌స్ట్రక్టర్లు మహేష్ గౌడ్, విష్ణువర్ధన్, ప్రధానోపాధ్యాయులు విట్టల్, తారా సింగ్, ప్రభాకర్, రుబీనా ఫర్విన్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు .

అధికారులు నిర్లక్ష్యం వీడాలి

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కదారి నాగరాజు



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లాలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని సీపీఎం పార్టీ మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి నాగరాజు డిమాండ్ చేశారు. ధరణిలో రోజు రోజుకు నిర్లక్ష్యం మూలంగా రైతులు నష్టపోతున్నారని మండిపడ్డారు. గత 3 నెలలుగా నూతనంగా రిజిస్ట్రేషన్ పూర్తయినా నేటికి నూతన పాస్ పుస్తకాలు రాకపోవడం విడ్డరంగా ఉందన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన 10 పని దినాలలో రావాల్సిందిగా అధికారులు చెబుతున్నా, రాకపోవడంతో రైతులు భయాందోళన చెందుతున్నాదరాన్నరు. అనేక మంది రైతులు వారి వారసుల పేరిట పౌతి పెట్టుకున్నా కలెక్టర్ కార్యాలయం పెండింగ్ అని చెప్పడం అధికారుల పని తీరుకు నిదర్శనమన్నార. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ధరణి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

అర్హులైన లబ్ధిదారులకే డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలి

సీపీఎం నాయకురాలు బాలమణి



నవతెలంగాణ-చేగుంట

అర్హులైన లబ్ధిదారులకే ప్రభుత్వం ఇస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని సీపీఎం నాయకురాలు బాలమణి డిమాండ్ చేశారు. చేగుంట తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం నాయకురాలు బబాలమణి ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్‌లు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు, ధర్నా అనంతరం తహసీల్దార్ లక్ష్మణ్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా సీపీఎం నాయకురాలు బాలమణి మాట్లాడుతూ చేగుంట మండల కేంద్రంలో 300 మంది డబుల్ బెడ్ రూమ్‌ల కోసం దరఖాస్తు చేసుకోగా 108 మంది లబ్ధిదారులకే డబుల్ బెడ్ రూమ్‌లు రాగా మిగతా ఆర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ రాకపోవడంతో, వారికి కూడా ఇవ్వాలని ఆమె అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు, సుమారు చేగుంట పట్టణంలో అర్హులైన 100 మంది నిరుపేదలు ఉన్నారని, వారికి కూడా డబుల్ బెడ్ రూమ్ లేదా ఇండ్ల స్థలాలు రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు అందించాలని ఆమె డిమాండ్ చేశారు, లేనిపక్షంలో నిరుపేదలకు సీపీఎం అండగా ఉండి ఆందోళన చేపడతామన్నారు.

నీం ఆయిల్ బాటిల్స్ పంపిణీ

నవతెలంగాణ-నిజాంపేట



నష్కల్ రైతువేదికలో కృషి విజ్ఞాన కేంద్రం శ్రీకాంత్ శ్రీనివాస్ షెడ్యూల్డ్ కులాల రైతులకు పెరమొన్ ట్రాప్స్ నీమ్ ఆయిల్ బాటిల్స్ పంపిణీ చేశారు. పంటల గూర్చి ఎలా వాడుకోవాలో వివరించారు. అందరూ కలిసికట్టుగా ఉండి. అందరూ గ్రూప్ కాపాడుకోవాలన్నారు. దాని వల్ల గ్రూపులకు అమౌంట్ ఫండ్ ఎక్కువగా వస్తుందన్నారు. ఈ గ్రూప్ జిల్లాలో రెండవ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి సభ్యులు నరసయ్యగారి విజయ్, ఏఈఓ గణేష్ కుమార్, పాగాల నగేష్ , లక్ష్మి గౌడ్ రైతులు తదితరులు పాల్గొన్నారు

29వ వార్డులో కంటి వెలుగు

నవతెలంగాణ-మెదక్ టౌన్



మెదక్ పట్టణంలోని 29వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరు చంద్రపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, వార్డు కౌన్సిలర్ బొద్దుల రుక్మిణికృష్ణ, ఆర్కే శ్రీనివాస్, వంజరి జయరాజ్, ఆప్షన్ నెంబర్ ఒమర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాగి అశోక్, కృష్ణ, డాక్టర్ శివ మణికంఠ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది కంటి చూపుతో బాధపడుతున్నారన్నారు. కంటి చూపుతో బాధపడుతున్న వారి సమస్యను పరిష్కరించేందుకే సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చారన్నారు .ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, జడ్పిటిసి బబ్యా నాయక్, ఎంపీపీ వెంకట నర్సింగ్ రావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

అభిషేకం చేసిన సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గారెడ్డి
అన్నదాన కార్యక్రమం చేపట్టిన గ్రామస్తుల.

నవతెలంగాణ-చిలిపిచేడ్



చిలిపిచేడ్ మండల కేంద్రంలో ఆంజనేయస్వామి ఆలయం 5వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఆలయాన్ని పునరుద్ధరించి హనుమంతుడిని, శివలింగాన్ని, గణపతి, నందీశ్వరుడు, నాగదేవతల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఆలయంలో వేద పండితుల చేత పూజలు నిర్వహించి హనుమంతుడికి చందన స్నానాలు అర్పించి ధూప దీప నైవేద్యాలను సమర్పించి వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ ఐదో వార్షికోత్సవం సందర్భంగా హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ గొట్టం దశరథ, ఆలయ కమిటీ సభ్యులు వినోద్ రెడ్డి, సంగమేశ్వర్ గుప్త, ఈశ్వరయ్య గుప్త, స్థానిక సర్పంచ్ లక్ష్మీ దుర్గా రెడ్డి, గ్రామస్థుల ఆధ్వర్యంలో సోమవారం దేవతామూర్తుల విగ్రహాలకు అభిషేకాలు, అర్చనలు, నవగ్రహ పూజ, హనుమాన్ చంద్రం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ వార్డు మెంబర్లు, యువజన సంఘాలు, ముదిరాజ్ సంఘం పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, యువకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

పల్లె దవాఖానాను మరింత విస్తరిస్తాం

- **ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి**

నవతెలంగాణ-నర్సాపూర్

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని గోమారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పల్లె దవాఖానను నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతా లక్ష్మారెడ్డిలు సోమవారం సర్పంచ్ లావణ్య మాధవరెడ్డితో కలిసి ప్రారంభించారు. నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ యార్డును ప్రారంభించారు. అదనంగా నిర్మించనున్న మార్కెట్ యార్డుపనులకు శంకుస్థాపన చేశారు. మహిళలకు ప్రభుత్వం నుంచి మంజూరైన పావలా వడ్డీ చెక్కులను అందజేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్బంగా సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ పల్లె దవాఖాన విస్తరణకు మంత్రి హరీశ్‌రావుతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. గోమారం గ్రామం నుంచి చెరువు కట్ట మీదుగా రామేశ్వరంగుట్ట వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి కూడ నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్



నియోజకవర్గం హైదరాబాద్ కు అతి దగ్గరలో ఉండటం వల్ల సీఎం కేసీర్ ప్రభుత్వం గ్రామాలను ఒక మోడల్ కాలనీల మాదిరిగా తయారుచేస్తున్నారన్నారు. మంత్రి హరీశ్‌రావు కృషితో గోమారంలో పల్లె దవాఖాన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పల్లె దవాఖానలో " ఆరోగ్య మహిళా " కార్యక్రమం ద్వారా ప్రతి మంగళవారం శివ్వంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. గ్రామభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డికి, అందుకు సహకరిస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాకిటి సునీత లక్ష్మారెడ్డికి గ్రామపంచాయతీ పాలకవర్గం తరుపున, గ్రామస్తుల తరుపున సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పి కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఎసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, రఘురామశర్మ పంతులు, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ పైడి శ్రీధర్ గుప్త,శివ్వంపేట డాక్టర్ సంధ్య,గోమారం డాక్టర్ ప్రియాంక,సర్పంచులు ఏనుగు అశోక్ రెడ్డి, సోము అశోక్, బానోత్ రాజు నాయక్, తలారి శివులు, బాలమణి నరేందర్, అనూష అశోక్ గౌడ్, గయినిబైటి శ్రీనివాస్ గౌడ్, చిట్యాల లక్ష్మి బాలపోచయ్య, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ లాయక్,మాజీ వైస్ ఎంపీపీ వాకిటి హనుమంతరెడ్డి, బుచ్చిరెడ్డి, చెవుటి నర్సిములు, ఎంపీటీసీలు ఆకుల ఇందిర శ్రీనివాస్,నర్సింహారెడ్డి, ఉపసర్పంచులు కాముని శ్రీనివాస్, మోకాళ్ల నవీన్, రామారం రాంరెడ్డి, కార్మిక విభాగం జిల్లా ప్రధానకార్యదర్శి సిలువేరు వీరేశం, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుదీర్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు వంజరి కొండల్, నార్లగల్ల రాంచంద్రం గౌడ్, మండలపార్టీ ప్రధానకార్యదర్శి తాటికొండ రాజశేఖర్ గౌడ్, కోశాధికారి బండారి గంగాధర్,నాయకులు చెరుకుపల్లి నర్సింహారెడ్డి, భాస్కర్ నాయక్, స్వయం సహాయక సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కులమతాలకతీతంగా సంక్షేమ పథకాలు

గ్రామానికే వచ్చి కంటి పరీక్షలు చేసి అద్దాలు
రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్రంలో ఏ పథకాన్ని తీసుకువచ్చినా అది కులమతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పథకాలను తీసుకువస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం కూడా చేపట్టని విధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకువచ్చినట్టు తెలిపారు. గ్రామాంలోనే ఇంటి వద్దకు వచ్చి కంటి పరీఓలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, కంటి ఆపరేషన్‌లు అవసరమైతే ప్రభుత్వం ద్వారానే చేయడం లాంటి కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ప్రజలంతా కార్యక్రమాన్ని సద్వానియోగం చేసుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, ఎంపీపీ పురంనవనీత రవిముదిరాజ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్, గ్రామ సర్పంచ్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, ఎంపీటీసి పొట్టొల్ల లతా వెంకట్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ జీవీద్ పాషా, తూప్రాన్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కావేరిగారి భగవాన్‌రెడ్డి, ఎంపీవో లక్ష్మినర్సింలు, డాక్టర్ ఆనంద్, నాయకులు పంజా భిక్షపతి, ఆత్మా డైరెక్టర్ బండారు భిక్షపతి, నాయకులు బండి నరెందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలనే మహిళా ఆరోగ్య కార్యక్రమం

ప్రతి మహిళా కార్యక్రమాన్ని సిద్వినియోగం చేసుకోవాలి
ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఇందులో భాగంగానే మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని తీసుకువచ్చారని, ఈ కార్యక్రమాన్ని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మనోహరాబాద్ మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ అధ్యక్షతన ఎంపీడీవో యాదగిరిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్బంగా అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. విద్యుత్ శాఖ ఏఈ కృష్ణ మాట్లాడుతుండగా ఎంపీడీవో యాదగిరిరెడ్డి మాట్లాడుతూ హరితహారాం కార్యక్రమంలో సర్పంచ్‌ల ప్రోత్సాహంతో రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటిస్తున్నామని, పెరిగిపెద్దగా అయిన తరువాత విద్యుత్ లైన్లకు అంతరాయం పేరుతో పెరిగిన చెట్లను నరికివేస్తున్నారని తెలిపారు. దాంతో నూతనంగా లైన్ వస్తున్నందున లైన్ అడ్డంగా ఉండడంతో నరికి వేయాల్సి వస్తుందని విద్యుత్ శాఖ ఎఈ కృష్ణ తెలిపారు. అనంతరం ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునే విదంగా చూడాలని తెలిపారు. గ్రామాల్లో కుక్కలు చాలా ఉన్నాయని కార్యదర్శులు కల్పించుకుని కుక్కలను పట్టించే వారిని తెప్పించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భిక్షపతి, పీఆర్ డీఈ నర్సింలు, ఎంపీవో లక్ష్మినర్సింలుతో పాటు అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసిలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

కొంతమంది సర్పంచులు, అధికారులు గైర్హాజర్

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల సర్వసభ సమావేశం అంటేనే మండల వ్యాప్తంగా ఉండే సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు హాజరై పూర్తి బాధ్యతతో జవాబుదారి తనంగా ఉండి మాట్లాడుకోవాల్సిన సర్వసభ్య సమావేశం. నాకేంది అన్నట్టుగా కొందరు సర్పంచులు, అధికారులు సమావేశానికి గైర్హాజరై పట్టించుకునే నాథుడే లేనట్టుగా సర్వసభ సమావేశం సోమవారం ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అధ్యక్షతన కొనసాగింది. తూతూ మంత్రంగా కొంత మంది అధికారులు మాత్రమే హాజరై నివేదికలు చదివి వినిపించారు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామపంచాయతీలో 30 నర్సరీలు ఏర్పాటు చేయడం ఉపాధి కూలీలకు ఏప్రిల్ మాసంలో పేమెంట్ పూర్తిస్థాయిలో చెల్లించడం జరుగుతుందన్నారు. నాటిన ప్రతి మొక్కకు నీటినందించి కాపాడుకోవడం జరుగుతుందన్నారు. త్రాగునీటి శాఖ ఆధ్వర్యంలో వైకుంఠధామాలకు మిషన్ భగీరథ నీటిని అందిస్తామన్నారు. ఏఈ పీఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కొన్ని గ్రామపంచాయతీలకు నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరయ్యాయని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీకి రూ. 5 లక్షలు చొప్పున రూ.20 లక్షల మంజూరయ్యాయని, త్వరలోనే నిర్మాణ పనులు చేపడతామన్నారు. అకింపేట డ్యాంలో నీళ్ల నిండుగా ఉన్నాయని గొలుసు కట్టు చెరువులను నింపి యాసంగిలో వేసిన పంటలు ఎండిపోకుండా చూడాలని ఎంపీపీకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సీసీ రోడ్లు ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ-చేగుంట



గ్రామ ప్రజలు, పాలకవర్గ సహకారంతో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్‌లతో పాటు చాలా అభివృద్ధి పనులు చేశామని ప్రజలు పాలకవర్గ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని స్థానిక సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట పట్టణ కేంద్రం 3,4 వ వార్డులో సోమవారం పాలకవర్గంతో కలిసి సీసీ రోడ్ల పనులు ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పదవి కాలం సంవత్సరమే ఉన్నందున, పాలకవర్గం, గ్రామ ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న, తమ వంతు సహకారం అందిస్తామని, తడి, పొడి చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు రవి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న కల్యాణం

నవతెలంగాణ-నిజాంపేట



నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో సోమవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో రెండో వార్షికోత్సవంలో భాగంగా శ్రీ మల్లన్న కల్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కల్యాణానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న కల్యాణం జరపడం ఎంతో సంతోషకరమన్నారు. నందగోకుల్ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ మల్లన్న దేవున్ని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, లింగం గౌడ్, పంజా మహేందర్, నసిరుద్దీన్ , ముత్యాల మధుసూదన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కాకి రాజయ్య, మారుతి, నంద గోకుల్ స్వామి ,యాదవ సంఘం అధ్యక్షులు కృష్ణ , ఉపాధ్యక్షులు దేవరాజ్, రాజు, లక్ష్మణ్, శ్రీకాంత్ మహిపాల్ రాజయ్య, సిద్దయ్య, మల్లయ్య, నర్సింలు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

వడ్డీ లేని రుణాల ప్రొసీడింగ్ ప్రతి అందజేత

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ అధ్యక్షతన సోమవారం వడ్డీ లేని రుణాల ప్రొసీడింగ్ కాపీని మహిళా సంఘాలకు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న 681 సంఘాలకుగాను ఒక కోటి 74 లక్షల 63 వేల 600 రెండు రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఏపీఎం శంకరయ్య సీసీలు సత్యం యాదగిరి శ్రీనివాస్ కిషన్ రజిత మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఇంటింటికి తిరిగి కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

గుండ్లపల్లి పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి స్వయంగా గుండ్లపల్లిలో లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి సోమవారం అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇలాంటి నిర్ణయాలను సీఎం కేసీర్ తీసుకున్నారన్నారు. అధిష్టానం ఆదేశాలను శిరసావహిస్తూ గుండ్లపల్లిలో లబ్దిదారులకు ఇంటికి వెళ్లి చెక్కులు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి తమ ఇంటికి రావడంతో సంతోషాన్ని పట్టలేకపోయిన లబ్దిదారులు ఆయనకు బొట్టు పెట్టి స్వీట్లు తినిపించారు. అంతకుముందు పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దొంతి గ్రామంలో ఇటీవలే తండ్రిని కోల్పోయిన మండల మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మహమ్మద్ షఫీ కుటుంబాన్ని ఎమ్మెల్యే మదన్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంధాలయ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పి కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ఎంపీటీసీ ఆకుల ఇందిర శ్రీనివాస్, సర్పంచ్ పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, ఉపసర్పంచ్ వంచ శోభ, బోల్ల సదానందం, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ గౌడ్, ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్, ఎల్కంటి వినోద్, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను,సోమవారం మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు 11వ వార్డులో అండర్ డ్రైనేజీ పనులు నిర్వహిస్తున్న సందర్భంగా చైర్మన్ మురళీధర్ యాదవ్ అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు గోడ రాజేందర్, లతా రమేష్ యాదవ్ ఉన్నారు.



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-మెదక్ రూరల్

పిల్లికోటాల్లో నిర్మించి ఇచ్చిన డబుల్ బెడ్ రూంలలో సౌకర్యాలు లేవని, సౌకర్యాలు కల్పించాలని కోరుతూ బాధితులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా జంగం నాగరాజు పద్మ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కరెంటు, మంచి నీటి సౌకర్యం డ్రైనేజి సౌకర్యం లేవన్నారు. పురపాలక సంఘం నుంచి వాటర్ ట్యాంకర్లు రెండు రోజులకు ఒకసారి పంపడం జరుగుతుందన్నారు. వేసవిలో నీటి సమస్య లేకుండా చూడాలన్నారు . ఇండ్లలో కరెంటు సరఫరా సరిగా లేకపోవడంతో ఇండ్లలో క్యాండిల్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్నామన్నారు. దోమల బెడద ఎక్కువవడం వలన అనారోగ్యానికి గురవుతున్నామని వాపోయారు. డ్రైనేజీ లేకపోవడంతో మహిళలు చిన్నారులకు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. 65, 67, 68, 54, 57, 58, 66, 67, 74, 73, 78, 82, 81, 62, 63, 84, 83, 69, 54, 55, 56, 70, 71, 72 బ్లాకులలో సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.



రైతులకు అవగాహన

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో సోమవారం ఏడీఏ వసంత సుగుణ వరి పొలాలను సందర్శించారు. రైతులకు పంటల గూర్చి వరిలో వచ్చే పురుగులు తెగుళ్ల గూర్చి వివరించారు. పంటలను కాపాడుకునే పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కడబోయిన మల్లేశం, తుమ్మల బుదవ్వ, శ్యామల, మల్లవ్వ పాల్గొన్నారు.

చంపుతానని బెదిరింపు

బీహారితో చంపేస్తా
రైస్ మిల్లర్ శ్రీధర్ గుప్తా తనను చంపుతానని బెదిరిస్తున్నాడని జిల్లా ఎస్పీకి, ఫిర్యాదు
మెదక్ మున్సిపల్ చైర్మన్ ,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తొడుపునూరి చంద్రపాల్

నవతెలంగాణ-మెదక్ రూరల్ : నర్సాపూర్‌కు చెందిన రైస్‌మిల్లర్ శ్రీధర్ గుప్తా తనను చంపుతానని బెదిరిస్తున్నాడని మెదక్ మున్సిపల్ చైర్మెన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తొడుపునూరి చంద్రపాల్ సోమవారం ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైస్‌మిల్ వ్యాపారం చేస్తున్నశ్రీధర్ గుప్తా కస్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) కోసం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని మూడు మిల్లులలో దింపుకొని ప్రభుత్వానికి బియ్యాన్ని సరఫరా చేస్తాడని తెలిపారు. కాగా బియ్యం సివిల్ సప్లయ్ కార్పోరేషన్‌కు సరఫరా చేసే సందర్బంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడని తెలిపారు. దీంతో తాను నిబంధనలకు విరుద్ధంగా సీఎంఆర్ తీసుకోవద్దని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున అడిషనల్ కలెక్టర్, జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్‌లకు సూచించానన్నారు. దీంతో శ్రీధర్ గుప్తా తనపై ద్వేషం పెంచుకుని బీహార్ హమాలీలతో తనను చంపించాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై అతను ఇతర మిల్లర్ల ముందు మాట్లాడిన విషయాన్ని మరో రైస్ మిల్లు యజమాని నోముల పాండురంగం విని గత జనవరి 19వ తేదీన తనకు వాట్సాప్ మెసేజ్ ద్వారా తెలిపారని చంద్రపాల్ వివరించారు. అయితే తాను ఇది పిల్ల చేష్టగా భావించి ఊరుకున్నానని తెలిపారు. కాగా ఆదివారం శ్రీధర్ గుప్తా నిన్ను వదిలి పెట్టే ప్రసక్తే లేదని బెదిరిస్తూ వాట్సప్ మెసేజ్ పెట్టారని చంద్రపాల్ తెలిపారు. వాట్సాప్ మెసేజ్ ప్రూఫ్‌లను, ఆడియో మెసేజ్‌లను పెన్ డ్రైవ్ ద్వారా ఎస్పీ ఆఫీస్‌లో అందజేసినట్టు వివరించారు. తనను చంపుతానని బెదిరించిన శ్రీధర్ గుప్తాపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలంటూ చంద్రపాల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ముగిసిన మైనార్టీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-దుబ్బాక



2022-23 సంవత్సరానికిగాను మైనార్టీ కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ మనోజ్, ఎస్బీఐ ఆఫీసర్ బాలకిషన్, ఏపీజీవీబీ ఆఫీసర్లు ఎంపీడీఓ వేలేటి భాస్కర శర్మ సమక్షంలో ఇంటర్వ్యూలు చేశారు. లబ్ధిదారుల సర్టిఫికెట్లను పరిశీలించి తీసుకునే యూనిట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ఇంటర్వ్యూలకు సుమారుగా 80 మంది లబ్ధిదారులు హాజరైనట్లు ఎంపీడీవో చెప్పారు.

నవతెలంగాణ



సిద్దిపేట

మంగళవారం 14 మార్చి 2023

మైనార్టీ కార్పొరేషన్ యూనిట్లు పెంచాలి

నవతెలంగాణ-దుబ్బాక



బ్రతుకుదెరువు కోసం ఏదో ఒక వ్యాపారం చేసుకుందామని మైనార్టీ కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకుంటే తమకు నిరాశే ఎదురైందని దుబ్బాక మండల పరిధిలోని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం దుబ్బాకలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మైనార్టీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలకు హాజరైన లబ్ధిదారులు విలేకరులతో తమ గోడును వెలిబుచ్చారు. గంభీర్‌పూర్‌కు చెందిన అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ,ప్రభుత్వం మైనార్టీ కార్పొరేషన్ లోన్లు విడుదల చేయడం ఒకింత హర్షణీయమైనప్పటికీ మండల వ్యాప్తంగా కేవలం 3 యూనిట్లు మాత్రమే ఉండడం నిరాశ కల్పించిందన్నారు.3 యూనిట్లకు 150 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నామని తెలిపారు.ప్రభుత్వం ఇకముందయినా మైనార్టీ కార్పొరేషన్ యూనిట్లను పెంచాలని కోరారు.దళిత బంధు ద్వారా రూ.10 లక్షలు ఇచ్చినట్లే మైనార్టీ కార్పొరేషన్ ద్వారా తమకూ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. షాబుద్దీన్, రఫీ, సద్దాం, రేష్మ, అస్రా, జుబేదా పలువురు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

- కంటి వెలుగును ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, మండల ప్రజా ప్రతినిధులతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పకుండా కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కంటి వైద్య పరీక్షలకు రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం పరీక్షలు, ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, సర్పంచ్ పంగ కుమార్, ఎంపీటీసీ తులసి పరమేశ్వర్, ఉప సర్పంచ్ ఓజల్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణు చక్రవర్తి యాదవ్, ఐలయ్య యాదవ్, వార్డ్ మెంబర్లు, బీఆర్ఎస్వీ నాయకులు చింటు గౌడ్, ఇమ్రాన్, సంపత్, పర్శరాములు, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సిద్దిపేట



వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి క్రీడాకారులకు సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ వాలీబాల్ క్రీడా మైదానంలో క్రీడాకారులకు వాలీబాల్స్‌ను ఆయన బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరంలో క్రీడాకారులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం శిక్షణ తీసుకొని, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని అన్నారు. వాలీబాల్ ఎస్ ఎస్ ఎన్ ఎస్ కోచ్ గుండి ప్రవీణ్ మాట్లాడుతూ శిక్షణ శిబిరం ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు, సాయంత్రం ఐదు గంటల నుంచి 6 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ పీడీ కాటం శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరం పరిశీలన

నవతెలంగాణ-తొగుట



ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని టీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని గణపూర్ గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 1600 మంది కంటి పరీక్షలు చేసుకునేందుకు అర్హులు ఉన్నారని తెలిపారు. 3 రోజుల వరకు 463 మంది పరీక్షలు చేసుకున్నారన్నారు. కంటి పరీక్షలు చేసుకున్న వారిలో దగ్గరి చూపు సమస్య ఉన్నవారికి వెంటనే ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. దూరం చూపు, రెండు రకాల సమస్యలు ఉన్నవారికి వారం,10 రోజుల్లో అద్దాలు అందజేస్తారని సూచించారు. శిబిరంలో పరీక్షలు చేసుకున్న చాలా మందికి మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గణేష్, కంటి శిబిరం వైద్య అధికారి కిరణ్ కుమారి, అప్తో మెట్రిస్ట్ పి.సాయి, డాటా ఎంట్రీ ఆపరేటర్ యెస్.జ్యోతి, ఏఎన్ఎం సి హెచ్. స్వప్న, బి.అనిత, ఆశా కార్యకర్తలు పి. జ్యోతి, డి.లక్ష్మి, బి.నవీన, ఏ.స్వరూప, ఈ.శ్వేతా, పి.బాల్ లక్ష్మీ,వీఆర్ ఎలు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

రేబర్తిలో కంటి వెలుగు శిబిరం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని రేబర్తి గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని మద్దూరు ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరానికి వచ్చే ప్రజలకు సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలు అందరూ కంటి పరీక్షలు చేసుకోవాలని ఆయన కోరారు. కంటి పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ డాకూరి లక్ష్మి, ఏపీఎం బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్. అంగన్వాడీ టీచర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

రక్త దానంతో ప్రాణం నిలుస్తుంది

- ఎస్ఐ శివానందం

నవతెలంగాణ-చిన్నకోడూరు



రక్త దానం వలన ప్రాణాలను నిలుపవచ్చుని చిన్నకోడూరు ఎస్ఐ శివానందం అన్నారు. రక్తదానం చేయండి ప్రాణ దాతలుగా నిలవండన్నారు. చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామానికి చెందిన బాల్ లింగం సిద్దిపేట జిల్లా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న క్రమంలో అత్యవసరంగా రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించగా కుటుంబ సభ్యుల ద్వారా ఎస్ఐకి తెలపగా వెంటనే ఆసుపత్రికి వెళ్ళి రక్తం ఇచ్చారు. దీంతో మండల వ్యాప్తంగా అభినందనలు వెల్లవెత్తాయి. బాల్ లింగం కుటుంబ సభ్యులు ఎస్ఐ శివానందంకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి


నవ తెలంగాణ-సిద్దిపేట



పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో 47వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయంలో అన్నదానం స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరై నాయకులు

నవతెలంగాణ-మర్కుక్




మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఎస్ఎంసీ చైర్మెన్ ఇట్టమైన జయమ్మ బాబుయాదవ్ కూతురు కావ్య వివాహం అదే గ్రామానికి చెందిన చంద రాజుతో అలిరాజపేటలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ సోమవారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఎర్రవల్లి సర్పంచ్ మొండి బాగ్యబిక్షపతి, ఉపసర్పంచ్ కనకయ్య,పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, నాయకులు శ్రీశైలం యాదవ్,పర్శురాం,కుంట స్వామి,తదితరులున్నారు.

మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీలో తీవ్ర నీటి ఇబ్బందులు

- నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణానికి సమీపంలో నూతనంగా ఏర్పాటైన మల్లన్న సాగర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల ప్రజల కోసం ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మించారు. వీరికి మిషన్ భగీరథ ద్వారా డైరెక్ట్‌గా ఇంటింటికి కనెక్షన్ ఇచ్చి నీటిని సరఫరా చేస్తున్నారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామాల్లో మధిర గ్రామాలతో కలిసి 14 గ్రామాలు ఉంటాయి. వాటన్నిటిని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోకి ముత్రాజ్పల్లి, సంగాపూర్ గ్రామాల మధ్య ప్రత్యేక కాలనీ ఏర్పాటుచేసి ప్రభుత్వం పునరావాసం కల్పించింది. మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు కాకపోవడంతో ముఖ్యంగా తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు కలెక్షన్లు ఇచ్చినప్పటికీ కొందరు ప్రధాన పైప్‌లైన్‌కు కలెక్షన్ ఇవ్వడంతో చివరి గ్రామాలకు తాగునీరు చేరడం లేదని మహిళలు ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా ఏటిగడ్డ కిష్టాపురం, జర్నలిస్టు కాలనీతో పాటు ఇతర కాలనీలకు తాగునీరు అందడం లేదు. ప్రధాన పైప్‌లైన్‌కు మధ్యన కలెక్షన్ ఇవ్వడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అక్కడ నివాసం ఉంటున్న జర్నలిస్టు మిత్రులు, మల్లన్న సాగర్ కాలనీవాసులు పేర్కొంటున్నారు. మిషన్ భగీరథ అధికారులు ప్రత్యక్షంగా తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉందని కాలనీవాసులు కోరుతున్నారు. జర్నలిస్టు కాలనీ, ఏటిగడ్డ కృష్టాపూర్ గ్రామ ప్రజలు గత కొద్ది నెలలుగా తీవ్ర నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం ఒక్కొక్క కుటుంబానికి రోజుకి వంద లీటర్ల నీరు కూడా రావడం లేదు. దీనివల్ల చాలామంది గ్రామ ప్రజలు వారి రోజువారి కార్యక్రమాలకు, అవసరాలకు సరిపడ నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే వేసవి కాలంతో నీటిమట్టం తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. మిషన్ భగీరథ ప్లాంటు కోమటిబండ నుంచి నీరు సరఫరా సరిగా కావడం లేదని కాలనీవాసులు ఆవేదన చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. నీటి సరఫరా చేసే వర్కర్స్ సరిగా చేయడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఆర్ అండ్ ఆర్ కాలనీలో గ్రామంలో కొంతమంది మెయిన్ లైన్ దగ్గర గుంతలు తవ్వి వాటి నుంచి డైరెక్ట్‌గా కనెక్షన్ తీసుకుంటున్నారు. మరికొందరైతే వాటికి చిన్న చిన్న మోటార్లను ఫిట్ చేసి సరఫరా అవుతున్న నీ ట ి ని తోడేస్తున్నారు. దీనివలన మిగతా కుటుంబాలకు ప్రజలకు సరిపడా నీరు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై అధికారులు సత్వరం తగిన చర్యలు తీసుకొని గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ప్రతి ఒక్క కుటుంబానికి సరిపడా నీటిని సరఫరా అయ్యేలా చూడాలని కోరుతున్నారు.



వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- రేపు ఇంటర్ పరీక్షలు ప్రారంభం
- పకడ్బందీగా ఒక్క నిమిషం ఆలస్యం నిబంధన అమలు
- ఏప్రిల్ 3న 10వ తరగతి పరీక్షలు

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో రేపు ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభమవ్వనున్నాయి. ఈ నెల 15 నుంచి 29 వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన (47018) పరీక్ష కేంద్రంలో జరిగే పరీక్షలకు మండలంలో 394 మంది విద్యార్థులు హాజరవుతున్నారని సీఎస్ హిమబిందు సోమవారం తెలిపారు. ఇందులో మొదటి సంవత్సరంలో 203, రెండవ సంవత్సరంలో 191 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని, పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశామని, .డీఓ యాదగిరి పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారని సీఎస్ తెలిపారు.

పకడ్బందీగా ఒక్క నిమిషం ఆలస్యం నిబంధన అమలు

ఇంటర్ పరీక్షలకు హజరయ్యే విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతి నిరాకరించడం అనే నిబంధనను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తుందని సీఎస్ తెలిపారు. విద్యార్థులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఉదయం 8.30 గంటల వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సీఎస్ సూచించారు.

10వ తరగతికి 461 మంది విద్యార్థులు

ఏప్రిల్ 3 నుంచి 13వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగనున్నాయని మండలంలోని ఆయా ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల నుంచి 461 (బాలికలు 251, బాలురు 210) మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు ఎంఈఓ పావని తెలిపారు. మండల కేంద్రంలోని బాలికల, బాలుర ప్రభుత్వోన్నత పాఠశాలల్లో పరీక్షల నిర్వహణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఎంఈఓ తెలిపారు.

ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ, టీఆర్ఎస్

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్

నవతెలంగాణ - సిద్దిపేట



మద్యం కుంభకోణం కేసుల్లో సీఎం కేసీఆర్ కుమార్తె, టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవిత, బీజేపీ ఈడీల పేరిట నాటకాలు ఆడుతున్నారని, వాస్తవానికి టీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒకటేనని, వారు ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సోమవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ కవిత మద్యం కుంభకోణం కేసుల్లో విచారణ సమయంలో ఆ పార్టీకి చెందిన మంత్రులు ఢిల్లీలో తిష్ట వేశారని, కవిత తప్పు చేయనప్పుడు అంతమంది మంత్రులు, నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. కవితను అవమానిస్తే తెలంగాణ మహిళలను అవమానించినట్టేనని చెప్పడం సరికాదని తెలిపారు. కవితలాగా ఏ మహిళలు కూడా ఇలాంటి కుంభకోణం కేసులు చేయడం లేదని అన్నారు. పార్టీపరంగా నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉందని, తెలంగాణలో నిరసన తెలిపితే సరిపోతుందని ఢిల్లీకి వెళ్లి మరీ నిరసనలు తెలపాలా అంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు మితిమీరిపోతున్నాయని, టీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులే మహిళలను వేధిస్తూ, లైంగికంగా గురి చేస్తున్నారని అన్నారు. ఆ పార్టీలోనే మహిళలకు భరోసాని కల్పించని సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మహిళలకు ఎలా రక్షణ ఇస్తారని అన్నారు. పైగా మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలో కవిత ధర్నా చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరీ మధు, యువజన కాంగ్రెస్ నాయకులు గయాజుద్దీన్, హసునుద్దిన్, ఓవెజ్ రవి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో చిగురిస్తున్న టీడీపీ

- ఇంటింటికి తెలుగుదేశం పేరిట ప్రజల్లోకి
- ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు

నవతెలంగాణ-దుబ్బాక

ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో దాదాపుగా కనుమరుగైపోయిన తెలుగుదేశం పార్టీ దుబ్బాకలో నేడు కొత్తగా చిగురిస్తోంది. దుబ్బాక బస్టాండ్ ఎదురుగా దివంగత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు విగ్రహ ఏర్పాటుకు టిడిపి శ్రేణులు సన్నాహాలు చేస్తున్నాయి. దివంగత మంత్రి, అప్పటి దొమ్మాట ఎమ్మెల్యే చెరుకు ముత్యంరెడ్డి హయాంలో నియోజకవర్గంలో టిడిపి ఓ వెలుగు వెలిగింది. ముత్యంరెడ్డి పీరియడ్ లో దుబ్బాకలో బలంగా ఉన్న టిడిపి క్రమేపీ బలహీనపడింది.ఆ తర్వాత ముత్యం రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో టిడిపి ని నడిపే బలమైన నాయకుడు లేకపోవడం వల్ల దుబ్బాక లో పూర్తిగా బలహీన పడింది.దాదాపు 20 ఏళ్ల తర్వాత దుబ్బాకలో మళ్లీ టిడిపి పాగా వేసేందుకు సిద్ధమవుతోంది.

త్వరలోనే ఇంటింటికి తెలుగుదేశం: ఇల్లందుల రమేష్



దుబ్బాక నియోజకవర్గంలో ఇంటింటికి తెలుగుదేశం పేరిట త్వరలోనే కార్యక్రమాలు మొదలు పెడతామని టిడిపి మెదక్ పార్లమెంట్ అధ్యక్షుడు, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి తెలిపారు. దుబ్బాకలో తెలంగాణ ఉద్యమ సమయంలో ధ్వంసం చేసిన ఎన్టీఆర్ విగ్రహ స్థానంలో త్వరలోనే నూతనంగా విగ్రహ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ ప్రజల్లోకి ఇంటింటికి తెలుగుదేశం పేరిట వెళ్లేందుకు టిడిపి శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు.

ప్రజావాణి కార్యక్రమం గొప్పది

- జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ కొండపాక



ప్రజావాణి గొప్ప కార్యక్రమమని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కరించుకొవడానికి అర్జిదారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కి అర్జి పెట్టుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమం. సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఒక చక్కని వేదిక ఈ ప్రజావాణి. సమస్యలు పట్టుకుని ఎంతో నమ్మకం తో కార్యాలయం కి వచ్చిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా పని చేయ్యాలని జిల్లా అధికారులకు తెలిపారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ళు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 90 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో డి ఆర్ ఓ లక్ష్మి కిరణ్, కలెక్టరేట్ ఏఓ అబ్దుల్ రహమాన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాలసదనం విద్యార్థులకు హెల్త్ క్యాంపు

నవతెలంగాణ - సిద్దిపేట

బాలసదనంలోని విద్యార్థులకు హెల్త్ క్యాంపును నిర్వహించినట్లు బాలసదనం సూపరింటెండెంట్ రమ తెలిపారు. సోమారం ఆమె మాట్లాడుతూ బాలసదనంలోని పిల్లలందరికీ రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. వైద్యులు పిల్లలని వారి సమస్యల గురించి అడిగి తెలుసుకుని, అవసరమైన మందులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మల్లికార్జున్, డాక్టర్ సోఫియా, ల్యాబ్ టెక్నీషియన్ బిక్షపతి, బాలసదనం సిబ్బంది రజిత, లక్ష్మీ , భాగ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎఫ్ఎల్ఎన్ ప్రగతిపై కాంప్లెక్స్ సమావేశం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎఫ్ఎల్ఎన్ ప్రగతిపై కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. నోడల్ అధికారి ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో అమలుచేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటు పడాలని సూచించారు. టీఎల్ఎం ద్వారా అభ్యసన అభివృద్ధిని మెరుగుపరచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి. రవీందర్ రెడ్డి, కాంప్లెక్స్ సెక్రటరీ ఏ. మనీష్ కుమార్, ప్రధానోపాధ్యాయులు పి. రాములు, ఆర్పీ నాగయ్య, రామకృష్ణ, రాం రెడ్డి, ప్రసాద్ రెడ్డి,శనిగరం కనకయ్య, వెంకట్ నర్సారెడ్డి, నీరజ, సీఆర్పీలు సి.హెచ్. మోహన్ బాబు, అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా మొల్లమాంబ జయంతి

నవతెలంగాణ - సిద్దిపేట



మొల్లమాంబ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కుమ్మర సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట నర్సాపూర్ చౌరస్తా వద్ద గల మొల్లమాంబా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంగం జిల్లా అధ్యక్షులు దరిపల్లి శ్రీను మాట్లాడుతూ తొలి తెలుగు మహిళ కవయిత్రి అని, తెలుగులో మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిన రామాయణంను రాసినదనీ, ఈమె కుమ్మరి కుటుంబంలో జన్మించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం మొల్ల జయంతి ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గోవిందారమ్ శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు నార్లపురం తిరుపతి, జిల్లా వృత్తి విభాగం అధ్యక్షుడు తరిగొప్పుల రామచంద్రం , ఫైలెట్ ప్రాజెక్ట్ ఇంఛార్జి నెల్లుట్ల విజయ్, వృత్తి విభాగ అధ్యక్షులు కట్కూరి రవీందర్, ఫైలెట్ ప్రాజెక్ట్ కో ఇంఛార్జి మూడపల్లి భూమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వర్కోల్ శ్రీనివాస్ , కోశాదికారి కొలిపాక సంపత్ , జిల్లా నాయకులు దరిపల్లి శ్రీనివాస్, దరిపల్లి నాగరాజ్, దరిపల్లి ప్రసన్న, శాతరాశి రాజు, దరిపల్లి యదగిరి, లింగం, నాంపల్లి, రాజు, చిన్నకోడూర్ అధ్యక్షులు దరిపల్లి శ్రీనివాస్, రెణికుంట రమేష్, రెణికుంటా రాము, రాధారం కృష్ణ,వార్కోల్ శ్రీనివాస్ , యసరేని రమేష్ పాల్గొన్నరు.

క్రీడాకారులకు చేయూత

నవతెలంగాణ-సిద్దిపేట



పట్టణంలోని 31 వ వార్డు నాసరపురా ఫ్రెండ్స్‌కు చెందిన యువతకు కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ద్వారా చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు ఆదేశాల మేరకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసినట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్, ఖదీర్ అలీ, సురేందర్ గౌడ్, కిరణ్ గౌడ్, వెంకట్, సయ్యద్, షాకీర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ అవినీతిపై నేడు ఢిల్లీలో నిరసన

నవతెలంగాణ-నంగునూరు

వైయస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల ఆధ్వర్యంలో కేసీఆర్ అవినీతిపై మంగళవారం ఢిల్లీ జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వరకు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు వైయస్సార్సీపి మండల కన్వీనర్ ఎం.డి. ఇమ్రాన్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జలయజ్ఞంలో భాగంగా చేపట్టిన ప్రాజెక్టుల్లో ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరుతో చేపడుతున్న ప్రాజెక్టును కాళేశ్వరం నామకరణం చేశారన్నారు. రైతులకు 18లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం మొన్న జరిగిన అసంబ్లీ సమావేశంలో1.5 లక్షల ఏకరాలకే ఇవ్వగల్గుతున్నామని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనం ప్రాజెక్టుల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు.

వర్ధరాజ్‌పూర్‌లో స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని వర్ధరాజ్ పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఈఓగా ఎస్.పూజ, ఎఈవోగా జి.అర్చన,హెచ్ఎంగా ఆర్. పూజ విధులు నిర్వహించారు. ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి , ఉపాధ్యాయులు మల్లేశం, ఇబ్రహీం, వెంకటేష్, కనకారావు, కవిత, పద్మజ , విద్యార్థులు తదితరులున్నారు.

లాంగ్ పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలి

- అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు తగ్గించాలి
- సిద్దిపేట సీపీ శ్వేత రెడ్డి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



లాంగ్ పెండింగ్ , హిస్టరీ షీట్స్‌పై, పిట్టి కేసులను త్వరగా పూర్తి చేయాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి అన్నారు. సోమవారం హుస్నాబాద్ సర్కిల్ కార్యాలయంలో హుస్నాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో లాంగ్ పెండింగ్ కేసులు, హిస్టరీ షీట్స్‌పై, పిట్టి కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ శ్వేతా రెడ్డి మాట్లాడుతూ కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు.పెండింగ్‌లో ఉన్న కేసులను అన్ని కోణాల్లో పరిశోధన పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి ఏసిపి, సిఐలను, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. (యస్ ఓ పి) ప్రకారం సిడి ఫైళ్ళల్లో ఇన్వెస్టిగేషన్ ఏ విధంగా ఉందో పరిశీలించాలన్నారు. సాధ్యమైనంత వరకు అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను తగ్గించాలన్నారు. పూర్తిస్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేసి డిస్పోజల్ చేయాలని సూచించారు. ఫోక్సో ఎస్సీ ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలనీ, పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. గంజాయి, పేకాట పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి సమూలంగా నిర్మూలించాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ మహేందర్, హుస్నాబాద్ ఏసిపి సతీష్, హుస్నాబాద్ సీఐ కిరణ్, చేర్యాల సీఐ సత్యనారాయణ రెడ్డి, హుస్నాబాద్ డివిజన్స్ ఎస్ఐలు తాంద్ర వివేక్, తోట మహేష్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
మంగళవారం 14 మార్చి 2023



వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బీహార్ రాష్ట్రానికి చెందిన సంతోష్ అనే వ్యక్తి వలస వచ్చి బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఓల్డ్ విలేజ్ కాలనీలో నివాసముంటున్నాడు. అయితే ఒక బిల్డింగ్ దగ్గర పని చేస్తుండగా అనుకోకుండా సంతోష్ కాలుజారీ కిందపడిపోయాడు. దీంతో అతని రెండు చేతులకు, నడుముకు గాయాలయ్యాయి. కాగా బాధితుడు వైద్య ఖర్చులకు డబ్బుల్లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న టీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులకు తెలిసింది. దీంతో వారు సోమవారం సంతోష్‌కి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు టీ. రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి, ఉపాధ్యక్షులు కె. లక్ష్మణ్ స్వామి,జాయింట్ సెక్రటరీ వసంత్, ఫౌండేషన్ సభ్యులు బాబు,అరుణ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

రంగస్థలం కళావేదిక పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నారాయణఖేడ్

రంగస్థలం కళావేదిక ప్రోగ్రాంకు సంబంధించిన పోస్టర్‌ను ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, స్ట్రీట్ చిల్డ్రన్ ఫౌండేషన్ అధ్యక్షులు రాజేష్‌లు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరు కళాకారులను గుమిగోడి ఏర్పాటు చేసే ఇలాంటి రంగస్థలం కళావేదికకు తమను పిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే పాటల ద్వారా సమాజాన్ని మేలుకొల్పే విధంగా మరెన్నో పాటలు చేయాలని అసురను అభినందించాడు. అసుర లాంటి సింగర్లు మరెందరో రావాలని కొత్త వాళ్లకు కూడా ఇలాంటి అవకాశాలు కావాలంటే రంగస్థలం కళావేదిక ప్రోగ్రాంకు అందరు తప్పకుండా రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు రోషన్‌రెడ్డి, పోతుల బొగుడ మోహన్, గాయకుడు ఉమేష్, క్రాంతి సేన సభ్యులు ప్రేమ్ కుమార్, అనిల్ మౌర్య ఈసా పటేల్ తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-కోహీర్

మండల కేంద్రమైన కోహీర్ ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ కుమారి మాధవి అధ్యక్షతన నిర్వహించిన సాధారణ సర్వసభ్యసమావేశం సాదాసీదాగా జరిగింది. సభలో ముందుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారంతోపాటు గుడ్లు పిల్లలకు ఇస్తలేరని తమకు సమాచారం వచ్చిందని జెడ్పీటీసీ రాందాస్ సభలో ప్రస్తావించగా.. అందుకు ఆ శాఖ సూపర్‌వైజర్లు అలాంటేమి లేదని.. ఏమైనా ఉంటే సమాచారం అందిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఎక్సైజ్ శాఖకు సంబంధించి వైన్స్‌లలో ఎమ్మార్పీ రేటు కాకుండా అదనంగా రూ.10 తీసుకుంటున్నారంటారని.. అలాంటి వైన్స్‌లపైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఎక్సైజ్ శాఖ ఎస్ఐని జెడ్పీటీసీ ప్రశ్నించారు. అందుకు ఎస్సై స్పందిస్తూ.. ప్రభుత్వం నిబంధనల ప్రకారం మందు బాటిళ్లపై అదనంగా డబ్బులు వసూళ్లు చేయొద్దని.. అలా వసూళ్లు చేస్తున్న వైన్స్‌లను గుర్తించి శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రైతుబంధు డబ్బులు రావడం లేదని కొంతమంది రైతులు తమ దృష్టికి తీసుకవచ్చారని వైస్ ఎంపీపీ షాకిర్ అలీ సంబంధిత శాఖ ఏవో నవీన్‌ను ప్రశ్నించగా.. దరఖాస్తు చేసుకున్న రైతులు అధైర్య పడొద్దని విడతల వారిగా తప్పని సరిగా వస్తాయన్నారు. మండలంలో సర్వేయర్ లేకుంటే సర్వే పనులు ఎలా జరుగుతాయని చింతల్‌ఘట్ ఎంపీటీసీ మల్లన్న పాటిల్ సభలో ప్రస్తావించగా.. అందుకు తహసీల్దార్ విజయ్ కుమార్ స్పందిస్తూ.. సర్వే యర్ ఉన్నాడు కాని ఝరాసంగం, కోహీర్ మండలాలకు ఇంచార్జిగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. కోహీర్ మండలంలో మూడు రోజులు, ఝరాసంగం మండలంలో మూడు రోజులు విధులు నిర్వహిస్తున్నాడని తహసీల్దార్ వివరించగా.. ఎంపీటీసీ కలుగజేసుకొని ఇంచార్జిగా ఉండే బదులు పర్మనెంట్‌గా సర్వేయర్‌ను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి విషయాలతో సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగిందనే చెప్పవచ్చు. ఎంపీడీఓ సుజాత నాయక్, జెడ్పీటీసీ రాందాస్, వైస్ ఎంపీపీ షాకీర్యల్లి గ్రామాల సర్పంచులు వెంకట్రాంరెడ్డి, ఎంపిటిసి గస్ రత్నం చింతలగట్ ఎంపిటిసి మల్లన్న పటేల్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు,



బుగ్గారపు శ్రీనివాస్ గుప్తకు సన్మానం

నవతెలంగాణ- సదాశివపేట

సదాశివపేట వాసవి క్లబ్ ఏర్పడి ఇరవై ఏండ్లు గడిచిన తరుణంలో వాసవి క్లబ్ అధ్యక్షుడిగా బుగ్గారం శ్రీనివాస్ గుప్త, డైరెక్టర్‌గా కటకం కిరణ్ కుమార్ ఎన్నికపై హర్షం వ్యక్తం చేస్తూ మిత్ర బృందం ఆధ్వర్యంలో సోమవారం వారిని శాలువా పూలదండలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మిత్ర బృందం మాట్లాడుతూ.. సమాజ సేవలో ముందుండాలని, వారు చేసే పనులతో వారి పదవులకు వన్నె రావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కౌన్సిలర్ ఆకుల శివకుమార్, కళ్ళెం సంగమేశ్వర రెడ్డి, రాచన్న స్వామి, అనిల్ గౌడ్ గుజ్జరి దయానంద, నాగరాజు, రాందాస్ , వీరేందర్ పాల్గొన్నారు.

ప్రతిభ విద్యానికేతన్‌లో ఆస్కార్ సంబరాలు



నవతెలంగాణ-జిన్నారం

సినిమా ప్రపంచ వేదికపై తెలుగు సినిమా ఆర్ఆర్ఆర్ ఆస్కార్ అవార్డు గెలుచుకోవడం పట్ల మండల కేంద్రంలోని ప్రతిభ విద్యానికేతన్ హైస్కూల్లో విద్యా ర్థులు సోమవారం సంబురాలు జరిపారు. నాటు.. నాటు పాటను ప్రదర్శిస్తూ లయబద్ధంగా, సామూహికంగా విద్యార్థులు నృత్యాలు చేయడం అందరికీ ఆకర్షించింది. సంగీత దర్శకుడు కీరవాణి, పాటల రచయిత చంద్రబోస్ లతోపాటు దర్శకుడు రాజమౌళి బృందానికి ప్రిన్సిపల్ సారా శ్రీనివాస్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. భారతదేశ కీర్తి పతాకాలను ప్రపంచ వేదికపై రెపరెపలాడించిన ఘనత మన తెలుగు సినిమాకి దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థి బృందం పాల్గొన్నారు.

చెట్లను నరికిన వెంచర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కోహీర్



మండలంలోని దిగ్వాల్ గ్రామ శివారులో గల ఓ వెంచర్ నిర్వాహకులు వారి వెంచర్‌లోకి వెళ్లేందుకు 65వ జాతీయ రహదారి పక్కనే ఉన్న 12 చెట్లను తొలగించడం ఏమిటని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ రాందాస్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మాత్రం మొక్కలను పెంచండి అంటే.. వెంచర్ కోసం ఏపుగా ఎదిగిన చెట్లను నరికివేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంచర్ నిర్వాహకులపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కేజీబీవీ పాఠశాలకు గీజర్ల పంపిణీ



నవతెలంగాణ-జహీరాబాద్

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహివుద్దీన్ అధ్వర్యంలో హెూతి కే దగ్గర గల కేజీబీవీ పాఠశాలలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి.. కవితకి జన్మదిన శుభాకా ంక్షలు తెలియజేశారు. అనంతరం 4 గీజర్‌లను సయ్యద్ మోహి-ావుద్దీన్ స్కూల్ అవసరాల నిమిత్తం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ మెంబర్ బంటు రామకృష్ణ, సంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షురాలు అనసూయమ్మ, ఎంపీటీసీ రజినిప్రియ పాటిల్, పట్టణ మహిళ అధ్యక్షురాలు మంజుల వెంకట్, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవి కిరణ్, మాజీ కౌన్సిలర్ బండి మోహన్, నాయకులు ఇజ్రాయేల్ బాబీ, ముర్తుజా, శివప్ప, డేవిడ్, రాకేష్, ఉపేం దర్, రాజు, లవాన్, రవి మరియు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వారోత్సవాల్లో భాగంగా నేడు మహిళల ర్యాలీ

నవతెలంగాణ-సదాశివపేట



పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలతో సదాశివపేట పురపాలక సంఘంలో మహిళా దినోత్సవ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నేడు(మంగళవారం) ఉదయం 10:00 గంటల కు బస్టాండ్ నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు మహిళలతో పెద్ద ఎత్తున ర్యాలీని చేపట్టనున్నట్టు మున్సి పల్ కమిషనర్ కృష్ణారెడ్డి ఓ పత్రికా ప్రకటలో తెలిపారు. అనంతరం మున్సిపల్ ఆఫీసులో ముగింపు సమావేశం, బహుమతుల ప్రదానం ఉంటుందన్నారు. కాబట్టి పట్టణ మహిళలందరూ ర్యాలీలో, మున్సిపల్ ఆఫీసులో జరిగే సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఖాజిపల్లిలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఖాజీపల్లి గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ జన్మదినం సందర్భంగా ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ యువతను అభినందించారు. సామాజిక చేయూత చైతన్యం లాంటి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, సురేష్, శ్రీను, ఆంజనేయులు, చంద్రయ్య మల్లేష్, రవిందర్, శ్యాంబాబు, హబిబ్, జితేందర్, హరీష్, శ్రీకాంత్, లక్ష్మణ్, రవి, ప్రవీణ్, యువసేన సభ్యులు పాల్గొన్నారు

పోచారంలో సీసీరోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ మండల పరిధిలోని పోచారం గ్రామంలో సర్పంచ్ స్వాతి కనకారెడ్డి చేతుల మీదుగా సోమవారం సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ.. గ్రామాభివృద్ధే ధ్యేయంగా తాము పని చేస్తున్నామన్నారు. పోచారం గ్రామాన్ని జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి దత్తత తీసుకున్నారని.. ఆమె కృషి వల్లే గ్రామం అంచలంచెలుగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. ఎస్ ఆర్‌జిఎస్ కింద రూ.16 లక్షలతో 330 మీటర్ల సీసీరోడ్లు మంజూరు కావడం సంతోషదాయకమన్నారు. ఇకముందు కూడా గ్రామంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మండలంలోనే తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



నవతెలంగాణ-సదాశివపేట

మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక అభివృద్ధి చెందాలని పురపాలక సంఘం కమిషనర్ కృష్ణారెడ్డి అన్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా 9వార్డ్ కౌన్సిలర్ నల్ల శివలక్ష్మి సత్యంగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కమిషనర్ కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేకులు కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం పథకాలను ప్రవేశపెట్టిందని.. అన్ని రంగాలలో మగవారికి దీటుగా ఆర్థికంగా ఎదగాలన్నారు. జీపి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ కవిత, ఆర్ పి అరుణ, మహిళా సంఘం అధ్యక్షురాలు బి.కల్పన, మెప్మా ఆర్పీలు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

స్మశాన వాటికను కేటాయించాలి

నవతెలంగాణ-రాయకోడ్



స్మశాన వాటికను కేటాయించాలని రాయకోడ్ గ్రామ బీసీ కులస్తులు తాసిల్దార్ ప్రభులుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 28 ఏండ్లనుంచి తమ పూర్వీకుల శవాలను ఆ స్థలంలో ఖననం చేస్తున్నామన్నారు. గత కొద్ది రోజుల నుంచి పట్టాదారు ఆ స్థలంలో శవాలను పూడ్చకూడదని బోర్డు పెట్టి శవాలను పూడ్చుటకు అభ్యంతరం తెలుపుతున్నారన్నారు. అదే స్థలంలో ప్రభుత్వం వైకుంఠధామాన్ని కూడా నిర్మించిందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తమకు స్మశాన వాటికను కేటాయించాలని తాసిల్దారును కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు విట్టల్, తుకారం, మానయ్య, వెంకటేశం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక భావన అలవర్చుకోవాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

నేటి ఉరుకులు పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మండలం లోని చిట్కుల్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ వేణుగోపాల విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో భాగంగా సోమవారం తొలి రోజు నిర్వహిస్తున్న పూజలకు నీలం మధు ముదిరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకులు మధుకు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోనే కాకుండా జిల్లాలోని ఆధ్యాత్మిక భావంతో దేవాలయాల పునర్నిర్మాణం జరుగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో చాలా దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తూ, ప్రజాభీష్టం మేరకు వారికి సేవ చేసే విధంగా ముందుకు వెళుతున్నానని చెప్పారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం చోటు చేసుకోవడంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని నీలం మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మెన్ పి.నారాయణ రెడ్డి, మాజీ ఎంపిపి శ్రీశైలం, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు దుర్గయ్య, కృష్ణ, ఆంజనేయులు, సిహెచ్ వెంకటేష్, సోమిరెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, ఎస్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలో పని చేసిన కూలీలకు డబ్బులు చెల్లించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్



మండలంలోని వెంకటాపూర్ శివారులో గల నర్సరీలో పని చేసి నెలలు గడుస్తున్నా.. నేటికీ డబ్బులు చెల్లించడం లేదని సోమవారం నర్సరీ ఎదుట కూలీలు నిరసన చేపట్టారు. వెంటనే డబ్బులు చెల్లించా లని డిమాండ్ చేశారు. వారి ధర్నాకు స్థానిక సీపీఐ(ఎం) నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) ఏరియా కన్వీనర్ చిరంజీవి మాట్లాడుతూ.. ఈ నర్సరీలో సుమారు 150 మంది కూలీలు పనిచేశారని.. వారికి రెండు మూడు వారాల కూలి డబ్బులు ఇవ్వాల్సి ఉన్నదన్నారు. అయితే నెలలు గడుస్తున్నా.. డబ్బులు ఇవ్వడం లేదని.. చెక్కు వేశామని రేపో మాపో వస్తాయని కాలాపా యన చేస్తున్నారన్నారు. వెంటనే ఉన్నత అధికారులు స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. లేని యెడల ఫారెస్ట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసనలో కూలీలు మాజీ సర్పంచ్ రాములు నాయక్, వినోద్, రవి, భీమ్లా నాయక్, గోపాల్ లక్ష్మి భాయ్, తులసి రామ్, కిల్లి భాయ్, శాంగిబాయ్, రజిని భాయి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్తేజం



నవతెలంగాణ-గుమ్మడిదల

కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్తేజం పరుగులు తీస్తున్నదని.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని పార్టీ మండలాధ్యక్షులు మద్ది వీరారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో పార్టీ గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు వీరారెడ్డి తెలిపారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుంచు కార్తీక్, ఉపాధ్యక్షులుగా రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కావలి మల్లేష్, క్యాషియర్‌గా తిగుళ్ల లింగం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సుకి అనిల్, ఉపాధ్యక్షులుగా దయాకర్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, క్యాషియర్‌గా శంకర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్ట నర్సింగరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది వీరారెడ్డి, సాయి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శిశుగృహంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-సంగారెడ్డి

హనుమంతరావు శిశు గృహన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జే.హనుమంతరావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా పిల్లల పోషణ గూర్చి శిశు గృహ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్యం మరియు దత్తత వివరాలను శిశుగృహ అధికారులు న్యాయమూర్తికి తెలియచేసారు.

మల్లన్న కళ్యాణ మహెూత్సవంలో కార్పొరేటర్ పుష్ప నాగేష్

నవతెలంగాణ- సదాశివపేట

కురుమ సంఘం సంగారెడ్డి యువత జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి ప్రవీణ్ కుమార్ కుర్మ దంపతుల నివాసంలో నిర్వహించిన మల్లన్న కళ్యాణోత్సవ కార్యక్రమానికి రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప నాగేష్ కుర్మ ముఖ్య అతిథులుగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్లన్న ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. పాండు, పెద్దపురం శ్రీశైలం, కొత్తగొల్ల సోమశేఖర్ యాదవ్, పెద్దాపురం ఎంపిటిసి రాములు, రామ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిగా విద్యా కమిటీ చైర్మన్ బిచ్చప్ప హాజరై మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ప్రణాళికతో చదువుకుని భవిష్యత్తులో మంచిస్థానాల్లో నిలబడాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్, ఉపాధ్యాయులు సుభక్తి, అనిత, తులసి బాయ్, ధరమ్ సింగ్,లక్ష్మీప్రసన్న, శోభ రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

బీరప్ప జాతరలో పాల్గొన్న శివరాజ్ పాటిల్

నవతెలంగాణ- సదాశివపేట

ఏటిగడ్డసంఘం గ్రామంలో జరుగుతున్న బీరప్ప కామరతి అక్క మహంకాళి జాతరలో భాగంగా సోమవారం బీరప్ప స్వామి కళ్యాణ మహెూత్సవం జరిగింది. ఈ ఉత్సవంలో బీజేపీ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ పాల్గొని మాట్లాడారు. ఏటిగడ్డసంఘంలో నిర్మించిన ఆలయం మంచి ఆహ్లాదకరమైన ప్రదేశంలో ఉన్నదని గ్రామస్తులను అభినందించారు. ఆయన వెంట శ్రీశైలం యాదవ్ మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్, బీజేపీ మండలాధ్యక్షులు అంబాదాసు, మల్లేశం బూత్ ప్రెసిడెంట్ ఏటిగడ్డసంఘం, శివలింగ నర్సింలు సర్పంచ్, బ్రహ్మానంద రెడ్డి, హరీష్, అనిల్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ-పుల్కల్

సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పుల్కల్ ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. సోమవారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ఫోన్లలో, సోషల్ మీడియాలో మీ ఏటీఎం నెంబర్ చెప్పండి.. మీకు రూ.10 లక్షల ఆఫర్ వచ్చిందంటూ మెసేజ్లు రావడంతో కొందరు తెలియనివారు వారి బ్యాంకు అకౌంట్ నెంబర్‌తో సహా ఏటీఎం నెంబర్ ఏటీఎం పాస్వర్డ్ చెప్పి మోసాలకు గురవుతున్నారన్నారు. ఇట్లాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంగ్టి తహసీల్దార్‌గా ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-కంగ్టి

కంగ్టి మండల నూతన తహసీల్దారుగా ప్రవీణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పుల్కల్ మండల తహసీల్దార్ బాధ్యతలు చేపట్టి.. అక్కడి నుంచి బదిలీపై కంగ్టికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానన్నారు. భూ సమస్యలు ఉంటే తన దృష్టికి నేరుగా తీసుకురావాలని సూచించారు.

ఘనంగా ఏఐఎస్ఎస్డి ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో సోమవారం ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 96వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిన్నారం మాదారం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు సమతా సైనిక ప్రతినిధులు యువజనులు వివిధ వర్గాల వారు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళితరత్న సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల శ్రీనివాస్, అంబదాస్, సాయమొల్ల విజయ్ గౌడ్,అరబ్ గూడెం రాజు,దళిత రత్న కే.అంబదాస్ జిల్లా మాజీ అధ్యక్షులు, పటన్ చెరువు నియోజకవర్గ విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు విజయ్ గౌడ్, యం.సుదర్శన్, యన్. రామకృష్ణ, ప్రవీణ్ యాదవ్, డప్పు నాగరాజు, కే.సోలమన్, బి.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మిర్జాపూర్ (బి) ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం, టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం కంద్రప్ప మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి భావితరాల పౌరులు అన్నారు. పదో తరగతి విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ముందుగా స్వయం పాలనా దినోత్సవంలో విద్యార్థులు తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. డిఈవోగా గౌతమ్ రెడ్డి, ఎంఈఓగా మల్లేష్, హెచ్ఎంగా దిలీప్ రెడ్డి వ్యవహరించారు.అనంతరం నిర్వహించిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు మాట్లాడుతూ.. పాఠశాల, ఉపాధ్యాయుల, స్నేహితుల జ్ఞాపకాలను మర్చిపోలేని గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. రానున్న పరీక్షలకు మంచిగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. బయోలజి టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయి పరీక్షల్లో అల్తాఫ్, సాయికుమార్‌ను ప్రతిభ కనబరచడంతో పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపి బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిపోర్టర్ సిద్దును ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించింది. హెచఎంలు కంద్రప్ప, విజయ కుమారి, విద్యా కమిటీ చైర్మన్ అశోక్, ఉపాధ్యాయులు క్రిష్ణ కుమార్, హరనిత, శ్రీనివాస్, రాజు నాయక్, సరస్వతి, వెంకటేశం, భాస్కర్ నాయక్, రవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట



సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య సూచించారు. సోమవారం అందోల్ మండలం సాయిబా న్‌పేటలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటివెలుగు ద్వారా పేద ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్నవారికి ఉచితంగా అద్దాలను అందజేస్తున్నారన్నారు. ఈ శిబిరాన్ని అర్హులైన వారు అందరూ ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం వైద్యాధికా రులు ఎంపీపీ జోగు బాలయ్యకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసమ్మ వైద్య అధికారి డాక్టర్ అనిల్ కుమార్, సూపర్వైజర్ శాంత, ఏఎన్ఎం మంజుల, ఆశ వర్కర్ సుజాత, పాల్గొన్నారు.

ఫ్లిప్‌కార్ట్ వాహనం ఆపి.. దారి దోపిడీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఫ్లిప్ కార్ట్ సంస్థ(ఆన్‌లైన్)కు చెందిన వాహనాన్ని ఆపి దారి దోపిడీకి పాల్పడ్డ ఘటన మండలంలోని బిడిఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫ్లిప్‌కార్ట్ సంస్థకు చెందిన ఐచెర్ వాహనం సోమవారం తెల్లవారుజాముని రెండున్నర గంటల సమయంలో సంస్థకు చెందిన ఆన్లైన్ సామాగ్రితో బీడీఎల్ భానూర్ వైపు నుంచి పటాన్‌చెరు వైపు వస్తున్నది. ఈ క్రమంలో మండలంలోని కర్దనూర్ శివారులోకి రాగానే కారుతో అడ్డగించి డ్రైవర్‌ను ఆయుధంతో బెదిరించి విలువైన సామాన్లు(లాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్ కవర్లు)ను ఐదుగురు దొంగల ముఠా దోచుకె ళ్ళింది. కాగా ఆ వాహనాన్ని అమీన్పూర్ మండలం పరిధిలోని గండిగూడ శివారులో వదిలేసి వారు పారిపోయారు. బాధితులు బీడీఎల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఈ మే రకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పేదల కండ్లల్లో వెలుగు నింపడమే లక్ష్యం



నవతెలంగాణ-సదాశివపేట

పేదల కండ్లల్లో వెలుగు నింపడమే ప్రభుత్వ లక్ష్యమని.. అందుకే కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు పురపాలక సంఘం వైస్ చైర్మెన్ చింత గోపాల్ అన్నారు. 20వ వార్డు కాళికా మందిరంలో కౌన్సిలర్ ఆకుల శివకువార్ ఆధ్వర్యంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అర్హులైన పేద ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కమిషనర్ కృష్ణారెడ్డి, డాక్టర్లు శ్రీకాంత్, మహేంద్ర చారి, వైద్య బృందం వినోద, సురేఖ, కౌన్సిలర్లు. చౌదరి ప్రకాష్, టీఆర్ఎస్ నాయకులు బక్కప్పసాగర్, అనిమిశెట్టి మల్లేశం, అంగన్వాడీ టీచర్ డి ప్రవీణ, మెప్మా ఆర్‌పిఎన్ విజయ, ఆశా వర్కర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



నవతెలంగాణ-సంగారెడ్డి

ఉర్దూ మీడియం పదో తరగతి విద్యార్థినిలకు ఏఐఎంఐఎం పార్టీ తరఫున సోమవారం స్టడీ మెటీరియల్‌ను కార్వాన్ ఎమ్మెల్యే మోహినిద్దీన్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టంతో చదవాలని ఉన్నత స్థాయిలోకి ఎదగాలని ఆకాంక్షించారు. పదో తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఏఐఎంఐఎం టౌన్ ప్రెసిడెంట్ అడ్వకేట్ ఎం.కె నిజాముద్దీన్, నాయకులు షేక్ ఆరిఫ్, ఇర్ఫాన్, ఫయాజ్, ఆసిఫ్, అమీర్ ఖాన్, కాజా తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘం నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం మర్పడగ గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న మహిళా సంఘం భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ ఏమల్ల రజిత రాజిరెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి హరీశ్‌రావుకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, బి ఆర్ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి,, బాలరాజు గౌడ్ , మల్లికార్జున్, నగేష్ ,సాయిలు తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి మోహన్ రెడ్డి అండ

నవ తెలంగాణ-మిరుదొడ్డి



మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన మైసగౌడ్ యాదమ్మ కూతురు లలిత వివాహానికి దుబ్బాక నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చిరుమామిడి మోహన్ రెడ్డి సహకారంతో రాయపోల్ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి పుస్తె మట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తిగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల్ యూత్ అధ్యక్షులు నర్రా రాజేందర్, సర్పంచ్ యాదగిరి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, బిఆర్ఎస్ నాయకులు యూత్ నాయకులు సల స్వామి, రాజు, కర్ణాకర్ ,నరేష్, శ్రావణ్ ప్రశాంత్ ప్రవీణ్ గ్రామ యువకులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

నవతెలంగాణ-తొగుట



విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని బీఆర్ఎస్ నాయకులు సిద్దిపేట ఎల్లం అన్నారు. సోమవారం మల్లన్నసాగర్ ముంపు గ్రామాల, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఆర్ అండ్ ఆర్ కాలనీ ఉన్నత పాఠశాలకు ప్రార్థన సమయంలో ఉప యోగించేందుకు డోలు, తషాలు, తదితరులు సుమారు రూ.22.600 విలువ చేసే సామగ్రిని వేములఘట్ సర్పంచ్ సిద్దిపేట బాలయ్య ఆధ్వ ర్యంలో సర్పంచ్ తనయుడు, బీఆర్ఎస్ నాయకులు సిద్దిపేట ఎల్లం పాటశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఉపాధ్యాయ బృందానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ పాఠశాలకు,గ్రామాలకు, తల్లిదండ్రులు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యలో పట్టు సాధించి ఉన్నత శిఖరాలను అదురోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు వేణు గోపాల్, పిఈటి గోవర్దన్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక దాడులు

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



బీఆర్ఎస్ పార్టీ ఎదుగుదల ను చూసి ఓర్వలేక బీజేపీ ఈడీ దాడులు చేయిస్తున్నారని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితక్క ఎలాంటి తప్పు చేయలేదన్నారు. ఇలాంటి దాడులతో కవితను బీఆర్ఎస్ పార్టీని భయపెట్టలేరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ చైర్మన్ రజిని తిరుపతి రెడ్డి, జెడ్పీటీసీ, భూక్య మంగా శ్రీనివాస్ , రమేష్ నాయక్ నాయకులు పాల్గొన్నారు. .

బీరప్ప దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ నియోజకవర్గంలో బీరప్ప దేవాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో బీరప్ప కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ గ్రామీణ దేవాలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన చెప్పారు. నియోజకవర్గంలోని చాలా చోట్ల బీరప్ప దేవాలయం ఉన్నాయని అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని చెప్పారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేసినట్లు ఆయన చెప్పారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కేసీఆర్ కృషి చేస్తున్నట్లు చెప్పారు. మంత్రి హరీశ్‌రావు గజ్వేల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన అన్నారు.

అక్రమ భూమి పట్టాను రద్దు చేయాలని మహిళ నిరసన

నవ తెలంగాణ-మద్దూరు



తమ భూమిని తమ ఆడబిడ్డ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నదని రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమిని రద్దు చేయాలని ఓ మహిళ తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన ఘటన దూల్మిట్ట మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. బాధితురాలు ముక్క లక్ష్మీ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన ముక్క మల్లవ్వకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కూతురు పెద్ద కుమారుడు మృతి చెందారని ఆమె తెలిపారు. తన భర్త చనిపోయిన నాటి నుంచి లింగాపూర్ గ్రామంలో ఉంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నానని ఆమె తెలిపారు. తన చిన్న ఆడబిడ్డ అయినా గడిపే పద్మ తనకు తెలువకుండా తన అత్త సంతకాన్ని ఫోర్జర్ చేసి సర్వే నెంబర్ 58/ఊ లో 8 గుంటలు 50/అ లో 13 గుంటలు మొత్తం 2 గుంటల1 భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుందని ఆమె తెలిపారు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమి పట్టాదారు పాసుబుక్కును రద్దు చేయాలని నిరసన తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ విషయంపై తహసిల్దార్ గోపాల్ వివరణ కోరగా ముక్క మల్లమ్మ పేరు పైన ఉన్న ఇరవై ఒక్క గుంటల భూమిని తన చిన్న కూతురు గడిపే పద్మపై విరసత్ చేసిందని ఆయన తెలిపారు పేపర్లు పరిశీలించిన తర్వాతనే ముక్క మల్లమ్మ పేరు పైన ఉన్న భూమిని గడిపే పద్మపై రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆయన తెలిపారు ఏదైనా భూవివాదాలు ఉంటే కోర్టుకు వెళ్లాలని సూచించారు.

గజ్వేల్లో భారీ అమరవీరుల స్థూపం ఏర్పాటు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో సమీకృతం భవనం వద్ద భారీ అమరవీల స్థూపం ఏర్పాటు చేస్తున్నట్లు 19 వ వార్డు కౌన్సిలర్ గుంటుక శిరీష రాజు తెలిపారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణాలు వదిలిన అమరవీరుల స్మృతి కోసం గజ్వేల్లో అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేసి సుందరీకరణ చేస్తామన్నారు. తొలి దశలో రూ 35 లక్షల నిధుల ద్వారా నిర్మాణం చేపడుతున్నామని ఆయన చెప్పారు. సుందరీకరణకు మరిన్ని నిధులు అవసరం ఉంటే మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకువెళ్తామని ఆయన చెప్పారు. సీఎం కేసీఆర్ కృషితో గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న నేతృతంలో ఇక్కడ ఒక భారీ స్థూపాన్ని ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రతిపాదించామని సంగాపూర్ రోడ్డులో ఐఓసీ భవనం వద్ద ప్రతిపాదన చేసినట్లు ఆయన చెప్పారు. స్థల పరిశీలన పూర్తి చేశామని ఉగాది తర్వాత పనులు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, ఏఈ కృష్ణన్న మాట్లాడుతూ 19వ వార్డులో సమీకృత భవనం వద్ద 35 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న అమర వీరుల స్తూపం జంక్షన్ ను ఏర్పాటు చేస్తామని మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, స్థానిక , మున్సిపల్ ఏఈ కిష్టన్న తెలిపారు. నూతనహంగులతో, వాటర్ ఫౌంటింగ్, విద్యుదీకరణతో చౌరస్తా పనులు ప్రారంభం కానున్నవి అని తెలియజేశారు. అంతేకాకుండా వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ విష్ణు, వార్డు అధ్యక్షులు సాయి, పిట్లరాజు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సీఎం, మంత్రి ఫోటోలకు పాలాభిషేకం

నవతెలంగాణ-చిన్నకోడూరు



దేశం గర్వించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1,30,000 కుటుంబాలకు 2వ విడత దళిత బంధు కేటాయించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ దళిత సంఘం నాయకులు సోమవారం మండల కేంద్రంలోని అంబెడ్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు పూలమాల వేసి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర, సిద్దిపేట జిల్లా డిసిసిబి డైరెక్టర్ నాముండ్ల రామచంద్రం, మాచాపూర్ గ్రామ సర్పంచ్ గాజుల బాబు, ఏఎంసీ డైరెక్టర్ బంక పోచయ్య, సోషల్ మీడియా ఇన్చార్జ్ గుడుమల్ల రాజలింగం, బి ఆర్ యస్ వై మండల ప్రధాన కార్యదర్శి మన్నె ఆనంద్, వార్డు మెంబర్ కొలను రఘు, సోషల్ మీడియా కన్వీనర్ నముండ్ల శ్రీకాంత్, బి ఆర్ ఎస్ వి మండల ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సిద్దిపేట



కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. పట్టణంలోని 37వ వార్డులో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్లు సాకి బాల్ లక్ష్మీ-ఆనంద్, నాయకం లక్ష్మణ్, తిరుమల్ రెడ్డి, ఏ.ఈ.యాదగిరి, మున్సిపల్ అధికారులు, వైద్య అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో కంటి వెలుగు పరీక్ష శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఎంపీపీ అమరావతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండే మధు, ఉడెం కృష్ణరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరహిత సమాజం నిర్మాణం కోసమే సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలను ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో, నిర్వహించి వారికి మందులను కళ్ల అద్దాలను అందజేస్తున్నామన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తాటికొండ మధుసూదన్ రెడ్డి, పాల రమేష్ గౌడ్ ,గ్రామ పార్టీ అధ్యక్షు లు. బుచ్చిరెడ్డి,వార్డు సభ్యులు, సంతోష్ రెడ్డి,.స్వామి. నరేష్ గౌడ్,. దయాకర్ రెడ్డి,.మల్లేశం,యాదగిరి,పార్టీ నాయకులు, టి. సంజీవరెడ్డి,. శ్రీనివాస్ రెడ్డి,.ప్రభాకర్ కరుణాకర్ రాజు గౌడ్. జయపల్ రెడ్డి. సాగర్ గౌడ్, నరేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి



సీఎం కేసీఆర్ నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని కండ్లను బాగు చేయడానికి కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ పథకాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అన్నారు సోమవారం మాసాయిపేట మండల పరిధిలో రామంతపూర్ తాండ గ్రామపంచాయతీ ఆవరణంలో స్థానిక సర్పంచి డాక్టర్ శిరీష జెడ్పీటీసీ రమేష్ గౌడ్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కళ్ళు మసక బారినా, శుక్లపటం దెబ్బతిన్నా మిషన్లో చెక్ చేసిన అనంతరం అద్దాలు అవసరం ఉంటే తీసుకోవాలని సూచించారు ఎవరికైనా ఆపరేషన్ అవసరం ఉంటే సంబంధిత డాక్టర్లు నిర్దేశించిన హాస్పటల్ వెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించుకొని అద్దాలను తీసుకోవచ్చని సూచించారు. ఎలాంటి ఖర్చు లేకుండా కంటిచూపులు మెరుగుపరుచుకోవచ్చన్నారు. ఎంపీటీసీ సోనీ నరేందర్ రెడ్డి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పనులను తొందరగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 11వ వార్డులో పనులు తొందరగా పూర్తి చేయాలని కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ అన్నారు. సోమవారం అండర్ డ్రైనేజీ పనులను మున్సిపల్ ఏఈ కిష్టన్నతో కలిసి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ డ్రైనేజీ పనులు ఇంటి కనెక్షన్ పూర్తి చేయాలని ఆయన కోరారు. అండర్ డ్రైనేజ్ పనులు పూర్తి చేస్తే త్వరలోనే సిసి రోడ్లు ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. అండర్ డ్రైనేజీ సంబంధిత కాంట్రాక్టర్‌తో వెంటనే అధికారులు మాట్లాడి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వార్డున అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ అత్తిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సిద్ధం కండి

హాల్ టికెట్ పైన ప్రిన్సిపాల్ సంతకం లేకున్నా హాజరు కావాలి

నవతెలంగాణ-మెదక్ రూరల్

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి సత్యనారాయణ సూచించారు. ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు 13,616 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఇందులో ప్రథమ సంవత్సరం 6,999 మంది విద్యార్థులు కాగా ద్వితీయ సంవత్సరం 6,086 మంది విద్యార్థులు అని తెలిపారు. ఇందుకోసం జిల్లాలో 31 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకుగాను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పరీక్షల కమిటీని నియమించామన్నారు. ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించామన్నారు. విద్యార్థులందరూ తమ హాల్ టికెట్లను టీఎస్ బీఐఈ వెబ్సైట్ నందు నేరుగా డౌన్ లోడ్ చేసుకొని పరీక్ష కేంద్రాన్ని సరిచూసుకోవాలన్నారు. ఉదయం 9 .00 గంటల తరువాత ఒక్క నిముషం ఆలస్యమైనా సెంటర్లోకి అనుమతించడం జరగదని, కావున విద్యార్థులు ఉదయం 8 గంటల వరకే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా సిద్ధం కావాలని సూచించారు. హాల్ టికెట్‌లపై ప్రిన్సిపాల్ సంతకం లేకున్నా పరీక్షకు అనుమతించాలని చీఫ్ సూపరింటెండెంట్‌లను ఆదేశించారు. ఫీజుల పేరిట విద్యార్థులకు హల్‌టికెట్‌లను నిలిపివేస్తే ప్రైవేట్ యాజమాన్యాలపై కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

ప్రమాదవశాత్తు పత్తి పంట దగ్ధం

నవతెలంగాణ-రాయపోల్

ఆరు కాలం కష్టపడి పండించిన పత్తి పంటను సరైన మద్దతు ధర లేక అమ్మకుండా నిల్వ ఉంచిన రైతులు నట్టేట మునిగిపోయారు. పత్తి ధర పెరుగుతుందేమోనని ఆశ తోటి కష్టపడి పండించిన పంటను నిలువ ఉంచగా ప్రమాదవశాత్తు పత్తి దగ్ధమైన సంఘటన రాయపోల్ మండలం అనాజీ పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండల పరిధిలోని అనాజీపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు జెగ్గ యాదగిరి,జెగ్గ కుమార్ వ్యవసాయ ఆధారిత కుటుంబం కావడంతో వారు వాన కాలంలో పండించిన మొత్తం పత్తి పంటను ఇంటి దగ్గరలోని పశువుల పాక రేకుల షెడ్డులో నిల్వ ఉంచారు. సరైన మద్దతు ధర లేదని దర పెరిగిన తర్వాత అమ్ముకుందామని నిల్వ ఉంచారు. ఆదివారం రాత్రి అందరూ నిద్రించిన సమయంలో ప్రమాదవశాత్తు పత్తి పూర్తిగా దగ్ధమైంది. ఉదయం లేచి చూసేసరికి పత్తి పంట మొత్తం కాలిపోయింది. అది చూసి రైతులు ఇద్దరు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఆరు నెలలు పండించి పంటలు బూడిద పాలు అయిందని బోరున వినిపిస్తున్నారు.సుమారు 10 క్వింటాళ్ల వరకు పత్తి దగ్ధమైందని మా పరిస్థితి ఇప్పుడు అగమ్య గోచరంగా మారిందని మేం కష్టపడి పండించిన పంటను అమ్ముకొని ఆ డబ్బులతో ఏదైనా నాలుగు గింజలు కొనుక్కొని తిందామంటే, పంట మొత్తం అగ్గిపాలు అయిందని విలపిస్తున్నారు. ప్రభుత్వం నష్టపోయిన పంటకు పరిహారం చెల్లించి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికుల విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో పూరిగుడిసె దగ్ధం

నవతెలంగాణ రాయపోల్

విద్యుత్ షాక్‌తో పూరిగుడిసె దగ్ధమైన సంఘటన రాయపోల్ మండలం సయ్యద్ నగర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు కథనం ప్రకారం... మండలంలోని సయ్యద్ నగర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నాజియా పఠాన్ గౌస్ దంపతులు నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో నిత్యం రాయి కొట్టుకుంటూ, అడవిలో కట్టెలు ఏరుకొని అమ్ముకుంటూ జీవనం సాగిస్తుంటారు. రెక్క ఆడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం. కనీసం ఉండడానికి సరైన గూడు కూడా లేక పూరి గుడిసె నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. సోమవారం వారు నివాసం ఉండే పూరి గుడిసె విద్యుత్ షాక్ తో పూర్తిగా దగ్ధమైంది. దట్టమైన మంటలు చెలరేగడంతో మంటలు ఆర్పడానికి ప్రయత్నం చేసినప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. గుడిసెలో ఉన్న బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలు, డబ్బులు ఇంట్లో ఉన్న వస్తువులన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి. నాజియా పఠాన్ గౌస్ దంపతులు సర్వస్వం కోల్పోయామని బోరున విలపిస్తున్నారు. వారి రోదనలువిని గ్రామస్తులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం, మానవతావాదులు, దాతలు ఎవరైనా ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వైద్యంపై ప్రజలకు విశ్వాసం పెంచిన కేసీఆర్ సర్కారు: మార్కెట్ కమిటీ చైర్మన్

నవ తెలంగాణ -గజ్వేల్



వైద్యంపై ప్రజలకు విశ్వాసం పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు దేనని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఔట్ పేషేంట్ విభాగానికి సంబంధించి రూ.20 లక్షలతో గదుల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కారు దవాఖానలకు కార్పొరేట్ కళ తెచ్చేందుకు కేసీఆర్ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఏఈ నాగేంద్ర, మెడికల్ ఆఫీసర్ ప్రణయ్ రాజ్, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ అహ్మద్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, బీఆర్ఎస్ నాయకులు బాలయ్య, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

మార్కులు కాదు నైపుణ్యం ముఖ్యం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలంటే కావాల్సింది మార్కులు కాదని మార్కెట్ డిమాండ్ చేస్తున్న నైపుణ్యాలని బాయ్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కాలేజీ లో తెలంగాణ స్టేట్ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యంలో డిగ్రీ ఫైనల్ ఈయర్ విద్యార్థులకు రూబికన్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ చంద్ర వదన సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయిదు రోజులపాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రనాన్ని ప్రారంభించిమన్నారు. అందరికీ ప్రభుత్వం ఉద్యోగావకాశాలను కల్పించలేదని, విద్యార్థులు ప్రయివేట్ సెక్టార్ లో ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నించాలన్నారు. మార్కెట్ డిమాండ్ ను బట్టి విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్ ను నేర్చుకోవాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రూబికన్ సంస్థ ట్రైనర్ చంద్ర వదన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచి అభివ్యక్తి నైపుణ్యాలను అలవర్చుకోవాలన్నారు. శ్రద్ధ, క్రమశిక్షణ, అంకిత భావం ఉన్న వారు ఏ స్థాయికైనా ఎదుగుతారని తెలిపారు. చాలా మందికి కనీసం బయోడేటా కూడా సమర్ధవంతంగా రాయడం లేదని ఈ లోపాన్ని అధిగమించాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎస్. గణపతిరావు, సమన్వయకర్త ఎల్. ప్రవీణ్ కుమార్, తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, టిఎస్ సి మెంటర్ మహమ్మద్ జబ్బార్ పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ-పెద్ది రాజుల కల్యాణం



నవతెలంగాణ-సిద్ధిపేట రూరల్

మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామంలో ముదిరాజ్ సంఘము ఆధ్వర్యంలో జరుగుతున్న పెద్దమ్మ పెద్దరాజుల కల్యాణోత్సవానికి మంత్రి హరీశ్‌రావు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నారాయణరావుపేట మండల పరిధిలోని బంజేరుపల్లి గ్రామంలో బీరప్ప కామరతి కల్యాణ మహోత్సవంలో మంత్రి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దయతో కొమురవెల్లి మల్లన్న దేవాలయం, దుబ్బాక రేకులకుంట ఆలయాలు అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ కాలేశ్వరం ప్రాజెక్టు కట్టి ముందు మల్లన్నకు మొక్కి ప్రాజెక్టు కట్టడం ప్రారంభించారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్, బీజేపీలు కాలేశ్వరం ప్రాజెక్టు కట్టేటప్పుడు అడుగడుగునా అవరోధాలు సృష్టించి అడ్డుకున్నారన్నారు. మల్లన్న దేవుని చల్లని చూపుతో కాలం కానీ కాలంలో రెండు పంటలు పండుతున్నాయని మండుటెండలలో చెరువులు అలుగు పారుతున్నాయని, దేశంలోని ఏ రాష్ట్రంలో ఇలాంటి సౌకర్యం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఒకప్పుడు ఏ కాలం చూసినా ఎండా కాలమేనని, కానీ టీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఏ కాలం చూసినా వానాకాలం కనపడుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు, కాలేశ్వరం సాగునీళ్లు, సకాలంలో కరెంటును అందిస్తున్నామన్నారు. ఈ యాసంగిలో పండిన పంటను కేంద్ర బీజేపీ కొన్నా.. కొనకపోయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ ధాన్యం కొంటుందని రైతులకు ధీమా కల్పించారు. ఈ విషయమై ప్రగతికి పట్టం కట్టే ప్రభుత్వానికి సహకరించాలని గ్రామస్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

గజ్వేల్‌లో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

నవ తెలంగాణ-గజ్వేల్





గజ్వేల్‌లో పురాతన దేవాలయం సీతారామ ఉమామహేశ్వర విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమం మూడవ రోజు ఉదయం నుంచి వేద పండితుల మంత్రాలతో యాగం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు సోమవారం చివరి అంకం విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా జంట దేవాలయాలకు తీరొక్క పువ్వులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్ ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పోలీసు యంత్రాంగం, ఉదయం భక్తులకు అల్పాహారంతో పాటు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. పెద్ద ఎత్తున తరలివస్తున్న భక్తజనం, యాగం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఉమామహేశ్వర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంకు గజ్వేల్ పాత తాలూకా పరిధిలోని 11 మండలాల నుంచి దాదాపు వందలాది మంది భక్తులు తరలివచ్చారు. వివిధ జిల్లాల నుంచి భారీ సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రజాప్రతినిధుల దంపతులు హాజరై దేవత మూర్తులకు హారతి ఇచ్చారు. భారీ సంఖ్యలో మహిళలు హాజరు కావడంతో భోజనం వసతులు, నీటి వసతులు ఏర్పాటు చేశారు. ఏర్పాట్ల విషయంలో మంత్రి హరీశ్‌రావు కితాబిచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చే అవకాశం ఉందని తెలుసుకున్న నిర్వాహకులు ఆ స్థాయిలో ఏర్పాటు చేయడం వల్ల విగ్రహ ప్రతిష్ట మరింత విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్‌రావు, సిద్దిపేట జిల్లా జాయింట్ కలెక్టర్ ముజామిల్ ఖాన్, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, గ్రంథాల సంస్థ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ సీఐ వీర ప్రసాద్, ట్రాఫిక్ సీఐ తిరుపతి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,ఆలయ కమిటీ చైర్మన్ కాల్వ శ్రీధర్,మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్. కొండ పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎన్ సీ శ్రీనివాస్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్, తోట బిక్షపతి ,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం



నవ తెలంగాణ - సిద్ధిపేట

పెన్షనర్ల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం జిల్లా స్థాయి కార్యనిర్వాహక సమావేశం జరిగింది. ఈ మధ్య కాలంలో మరణించిన పెన్షనర్లకు ఒక నిమిషం మౌనం పాటించారు. ఆయన మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తూ మనో వేదనకు గురిచేస్తుందని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న ఇతర న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఒకటో తేదీన పెన్షన్లను చెల్లించాలనీ, 1 శాతం చందాతో ఇ.యచ్ .యస్ .ను పటిష్టంగా వెంటనే అమలు పరచాలనీ, రావలిసిన రెండు విడతల కరవు భృతి వెంటనే విడుదల చేయాలనీ, సి.వి.పి.ని 15సం.నుండి12సం.రాలకు కుదించాలనీ, పి.ఆర్ సి.కమిటి వేయాలనీ, వెల్ నెస్ సెంటర్లను సక్రమంగా నిర్వహించాలనీ డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి సంఘం యొక్క నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 11 మండల యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్‌ల పంపిణీ



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

నారాయణరావుపేట మండలంలో గల గ్రామీణ యువతకు కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ద్వారా చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు చేతుల మీదుగా సోమవారం 13 టీంల క్రికెట్ సభ్యులకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ట్రస్టు ద్వారా నిర్వహిస్తామని యువత క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమాకాంత్, ఎల్లారెడ్డి, సంతోష్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు ఎండి ఖదీర్ అలీ, మహమ్మద్ యూసుఫ్, బొంబోతుల శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్, జవన రమేష్ ,వెంకట్ ,కిరణ్ గౌడ్ ,గిరి, గౌరీ ,మహేందర్, మహమ్మద్ షాకిర్, తదితరులు పాల్గొన్నారు.

శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పీఏసీఎస్ చైర్మన్



నవతెలంగాణ-చేర్యాల

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో చేర్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మార్కెఫెడ్ సహకారంతో సోమవారం శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార చైర్మన్ వంగ చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి తేమ 12 శాతంకు మించకుండా శనగలను మార్కెట్‌కు తీసుకొచ్చి రూ.5335 మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం, వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు అంకుగారి శ్రీధర్ రెడ్డి,పీఏసీఎస్ డైరెక్టర్లు మాధవ రెడ్డి, కమలాకర్, రైతులు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

స్వయం పాలనతో బాధ్యతలను గుర్తిస్తారు



నవతెలంగాణ-కొండపాక

విద్యార్థులు స్వయం పరిపాలనతో బాధ్యతలను గుర్తిస్తారని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండలం మంగోల్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని విద్యార్థుల ప్రతిభా పాటవాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మంగోల్ ప్రాథమిక పాఠశాలలో 124 మంది ఉండడం సంతోషకరమని, ఈ సంఖ్యను మరింతగా పెంచాలన్నారు. అలాగే మన ఊరు మనబడితో పాఠశాలలో అన్ని వసతుల కల్పన పూర్తి కావస్తుందన్నారు. గ్రామ సర్పంచ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో అదనపు గది మంజూరు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విధులు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి స్రవంతి, ఉపాధ్యాయులు సత్య కృష్ణ, లావణ్య, తిరుమల్ రెడ్డి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.